TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 70 | శనివారం, ఏప్రిల్ 04, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

# టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్‌టైల్ ఉందన్నారు. నిజాం కాలంలో ప్రపంచం నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని తెలిపారు. టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారమని చెప్పారు. టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజలో ఉండటానికి చారిత్రక కారణాలు ఉన్నాయని వెల్లడించారు.డీప్‌టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ ఇలా అనేక రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని సీఎం తెలిపారు. తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047' మరోసారి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు సీఎం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలో టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని తెలిపారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోలను ఇక్కడ ప్రారంభించిందన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయని.. ఇప్పుడు హాలీవుడ్ కూడా చేరిందని అన్నారు. చిత్ర పరిశ్రమను తెలంగాణలో ప్రోత్సహిస్తామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యం అని సీఎం పేర్కొన్నారు. గ్రీన్ టెక్స్‌టైల్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశంలో తెలంగాణలో తయారైన దుస్తులు ధరించేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఖాళీ

## బీజేపీకి చోటు లేదు



**హైదరాబాద్, ఏప్రిల్3:** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు.మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ' బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుం బంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడింది. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు.

## నేటి ప్రజా పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమురయ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమ రయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాల కుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టు కోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

# దేశం మొత్తం ఒక దారి.. వైసీపీది మరో దారి



**అమరావతి, ఏప్రిల్ 2:** అమరావతికి చట్టబద్ధత కల్పించడం ప్రజల విజయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅన్నారు. శుక్రవారం సీఎం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అమరావతిని నాశనం చేయాలని చూస్తే తాము శాసనం చేశామని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రజా విజయమన్నారు. రెండు సభల్లోనూ 35 మంది వరకు ఎంపీలు అమరావతికి మద్దతుగా మాట్లాడారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు 5 కోట్ల ప్రజల తరఫున సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. దేశం మొత్తానిది ఒక దారైతే... తమదో దారి అన్నట్లు వైసీపీ వ్యవహరించిందని సీఎం విమర్శించారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్వాలేదు.. తమకు స్వార్థ రాజకీయమే ముఖ్యమన్నట్లుగా వైసీపీ వ్యవహరించిందని ఆరోపించారు.తెలంగాణకు వ్యతిరేకంగా కాదు.తెలంగాణ తన బ్రెయిన్ చైల్డ్ అని.. తెలుగుదేశం పార్టీని అక్కడే స్థాపించినట్టు సీఎం తెలిపారు. తెలంగాణకు తాను వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఏడు మండలాలను ఏపీలో కలిపితేనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. తనకున్న అనుభవం, కేంద్ర సహకారంతో ఆ ఏడు మండలాలు ఏపీలో కలిశాయని తెలిపారు. ఆ ఏడు మండలాలు కల్పితేనే పోలవరం సాకారం అవుతుందని కేంద్రం గుర్తించిందన్నారు.శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ఆధారంగా గుంటూరు - విజయవాడ మధ్య రాజధాని ఉంటే బాగుంటుందని అందరూ అన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతానికి రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందన్నారు. సమృద్ధిగా నీరు, సారవంతమైన భూములు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఆనాడు అసెంబ్లీలో వైసీపీ కూడా రాజధానిని సమర్థించి, కనీసం 30 వేల ఎకరాలు ఉండాలని జగన్ చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు. గుంటూరు - విజయవాడ మధ్యలోనే రాజధానిని ఏర్పాటు చేయాలని ఆనాడు జగన్ అన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు.అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై సీఎం చంద్రబాబును మీడియా ప్రతినిధులు అభినందించారు. సీఎం అందరికీ స్వయంగా స్వీట్స్ తినిపించారు. ఇది చాలా గర్వించదగిన క్షణాలని, అవ ౦రావతి అంటే ఎమోషన్ అని సీఎం అన్నారు. ఆనందంలో తాను కూడా స్వీట్ తింటానని చెప్పి స్వయంగా స్వీట్ తిన్నారు. అందరికీ స్వయంగా స్వీట్స్ పంచి సీఎం చంద్రబాబు పండగ వాతావరణం సృష్టించారు.

# గ్రూప్-1 నియామకాలపై సుప్రీంకోర్టు తీర్పు



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తు న్నామన్నారు.కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధార పడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

## హైదరాబాద్‌లోని పలు పబ్బుల్లో ఈగల్ టీం తనిఖీలు

# 8 మందికి డ్రగ్స్ పాజిటివ్




**హైదరాబాద్ :**మాదకద్రవ్యాల కట్టడి లక్ష్యంగా తెలంగాణ ఈగల్ టీం పోలీసులు హైదరాబాద్ లో నిఘాను మరింత ముమ్మరం చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పబ్‌లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. కొండాపుర్‌లోని అరెనా పబ్‌లో పలువురికి అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్‌ల ద్వారా మొత్తం 64 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా 8 మందికి పాజిటివ్ అని తేలింది. పబ్‌లో భారీ ఎత్తున డ్రగ్స్ వినియోగం జరుగుతోందన్న పక్కా సమాచారంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. కేవలం స్థానిక పోలీసులే కాకుండా, ఈగల్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు.డ్రగ్స్ వినియోగిస్తే చర్యలు తప్పవు : నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద పలు కేసులు నమోదు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యువకులు పబ్‌కు వచ్చేముందే మాదకద్రవ్యాలు సేవించారా? డ్రగ్స్ వీరికి ఎలా లభిసు ్తన్నాయి అనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. యువకులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు పబ్ కల్చర్ పేరుతో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని అన్ని ప్రధాన పబ్‌లపై నిరంతరం నిఘా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి, బెంజోడియాజెపిన్, మెథాంఫెటమైన్ వంటి ప్రమాదకర మత్తుపదార్థాలను వినియోగించినట్లు పరీక్షల్లో తేలిందని ఈగల్‌పోలీసులుప్రకటన ద్వారా తెలిపారు.

# తమిళనాడు ఎన్నికలు

## 27 మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే మొత్తం 27 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు విడుదల చేసింది. డీఎంకే కూటమిలో భాగంగా కాంగ్రెస్ మరోసారి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. శ్రీపెరుంబుదూరు నుంచి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె.సెల్వపెరుంతగై మరోసారి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన శ్రీపెరుంబుదూరు నుంచి పోటీ చేసి ఏఐఏడీఎంకే అభ్యర్థి కె.పళనిపై 11,000 అధిక్యంతో గెలుపొందారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పొన్నేరి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే దురై చంద్రశేఖర్ మరోసారి పొన్నేరి నుంచి పోటీ చేస్తున్నారు. కృష్ణగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి డాక్టర్ ఎ చెల్ల కుమార్ పోటీలో ఉండగా, వేలచ్చేరి నుంచి జేఎంహెచ్ ఆసాన్ మౌలానా, షోలింగూర్ నుంచి ఏఎం మునిరత్నం, ఉతంగారై అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్ కుప్పుస్వామి పోటీ చేస్తున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మార్చి 30న ప్రారంభమైంది. ఏప్రిల్ 6వ తేదీతో నామినేషన్ల సమర్పణ గడువు ముగియనుంది. ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం



**మహబూబ్ నగర్ :** బీసీలకు ,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధు డు దొడ్డి కొమురయ్య() జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్ల మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గోర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు.రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

# లంబాడీల సంఘాల అధ్వర్యంలో లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ

**నమస్తే భారత్:-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గం మరిపెడ మండలం మరిపెడ రెవెన్యూ గ్రామ పరిధి లో ఉన్న మాకుల తండా లో ఉన్న మాకుల వెంకటేశ్వర అంశ భావసంగ్ మహారాజ్ మ్యారామ భవానీ క్షేత్రం లో జరిగే బండ్లు తిరిగే రోజున లంబాడీల సంఘాల అధ్వర్యంలో జరిగే లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ.చేయడం.జరిగింది. బొౖడాయి తండా సాధువుల జిల్లా అధ్యక్షుల ఆంగోత్ రాజు మహారాజ్ ఆధ్వర్యం లో బొౖడాయి తండా, తెల్ల బండ తండా, మల్లయ్య కుంట తండా లలో ఉన్న వివిధ భావసంగ్ మహారాజ్ క్షేత్రం లో ఈ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.మల్లయ్య కుంట తండ లో సర్పంచ్ సురేష్ తేజావత్ ఆధ్వర్యం లో ఘనముగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా ప్రజలను జాతి ఆత్మ గౌరవం కోసం అందరూ కలిసి కట్టుగా రావాలని కోరడం జరిగింది.మన భావసంగ్ మహారాజ్ పేరును అలాగే మ్యారామా భవానీ పేరు విస్మరిచడం సరి అయినది కాదు తెలపడం జరిగింది.అలాగే తెల్ల బండ తండాసక్రామ్ మహారాజ్ భావసంగ్ మహారాజ్ క్షేత్రం లో ఆయన అధ్యక్షతన పోస్టర్ ను




ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బానోత్ మహేష్ నాయక్, అశోక్ నాయక్, వాంకుడోత్ సాయి నాయక్, మల్లయ్య కుంట భావసంగ్ మహారాజ్ క్షేత్రం భక్తన్ మౌనిక బాయి ,జాతి పెద్దలు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పానుగోతు పంతులు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని లోక్యతండాకు చెందిన మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ అన్న పంతులు నాయక్ ఇటీవల మరణించగా, నేడు వారి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పంతులు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోడా శ్రీను నాయక్, కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి, బాణోత్ శారద తదితరులు పాల్గొన్నారు.

# కేరళ సీఎం పై చేసిన అనుచిత వ్యాఖ్యలు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

**నమస్తే భారత్ :-మరిపెడ** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ నుండి స్టార్ క్యాంపెనంగా సహచర మంత్రులతో కలిసి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేరళ ముఖ్యమంత్రి పినరయ్ పై చేసిన ఎల్ డి ఎఫ్ కూటమి కమ్యూనిస్టులకు ఓటు వేస్తే అది బిజెపికే ఓటు వేసినట్లు అవుతుందని చేసిన అనుచిత వాక్యాలువెనక్కి తీసుకోవాలని అదేవిధంగా కేరళ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ముందంజలో ఉంది విద్య విద్యారంగంలో 100% అక్షరాస్యత కేరళ ప్రభుత్వం ముందంజలో ఉన్నది విద్యా రంగంలో కేరళ ప్రభుత్వం బడ్జెట్లో 28 శాతం కేటాయిస్తే తెలంగాణ రాష్ట్ర విద్యా రంగానికి కేవలం ఎనిమిది శాతం మాత్రమే కేటాయింపు చేసింది ఏ విధంగా చూసినా కేరళ రాష్ట్రాన్ని మించి తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అనేది అన్ని రంగాలలో వెనకబడి ఉన్నది ఇండియా కూటమి ఉన్న కమ్యూనిస్టు.ను.కమ్యూనిస్టులకు ఓటు వేస్తే అది బిజెపికే



ఓటు వేసి ఓటు వేసినట్లు అవుతుందని చేయడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఈ వాక్యాలను వెనుక తీసుకోవాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

# మామిడి తోట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- సిపిఐ (మం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మరిపెడ గ్రామపంచాయతీలోని రైతు మల్సూరు వెంకన్న సుమారు 25 ఎకరాల మామిడి తోటను మరిపెడ గ్రామానికి చెందిన కోటను సిపిఎం బృందం పర్యటించింది, ఈ తోట ని ఉద్దేశించి మండల కార్యదర్శి మధు మాట్లాడుతూ, రైతులు ఖరీఫ్ కాలం నుండి తోటను ట్రాక్టర్ కల్తీ లెటర్ తో నాలుగు సార్లు దున్ని, భాస్వరం, పొటాషు, నైట్రోజన్ సల్ఫేట్, మెగ్నీషియం,ఐరన్,క్యాల్షియం, వంటి మందులను తోట అడుగు భాగంలో వేసి, తర్వాత పిచికారి సమయంలో, మళ్లీ రబీ కాలం వరకు, రకరకాల పేను బంకలకు, మామిడి చెట్లకు, పూత రాలకుండా ఉండడానికి, రకరకాల క్రిమిసంహారక మందులు ఉపయోగించిన, ఈ సంవత్సరం రైతులకు, పూర్తిగా పూత రాలిపోవడం వల్ల, దిగుబడి తగ్గుతుంది తగ్గింది అని ఆవేదన వ్యక్తం చేశారు, ఒక 25 ఎకరాలు మామిడి తోటకి, సుమారుగా పెట్టుబడి అయ్యే ఖర్చు, 260000 నుండి 270000 వరకు అవుతుందని రైతులు చెబుతున్నారు అని వివరించారు, ఇకనైనా ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోకపోతే, వాళ్లు అప్పులపాలయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మామిడి రైతన్నలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, రైతులు మల్సూరు, వెంకన్న, రైతు సంఘం మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి నరేష్, గుగులోత్, వేణు గుగులోత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం





**నమస్తే భారత్ షాద్‌నగర్, ఏప్రిల్ 03:**కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో భక్తి భావాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. అమ్మవారి కృప మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో త్రిప్పిశెట్టి సుదర్శన్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, కర్నెకోట వంశానికి చెందిన భక్త బృందం సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**నమస్తే భారత్ :-తొర్రూరు** పట్టణంలోని పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్ధనలు చేశారు. ప్రభువు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని పాస్టర్లు చదివి వినిపించారు.యేసు ప్రభువు అనుభవించిన 14 స్థితులను ప్రతిబింబిస్తూ ప్రతి స్థానం వద్ద ప్రత్యేక ప్రార్థనలు, బైబిల్ వచన పఠనం, ధ్యాన సందేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, మత విశ్వాసులు,యువత,మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత గంభీరంగా తీర్చిదిద్దారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- రేషన్ కార్డ్ మంజూరు చేస్తానని మాటిచ్చి .రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి బియ్యం ఇప్పించిన ఎమ్మెల్యే**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 03:**నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి రేషన్ కార్డ్ కోసం నందిగామకు చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ ఎమ్మెల్యేను మొరపెట్టుకుంది. అప్పుడు రేషన్ కార్డు ఇప్పిస్తానని ఆమెకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే... ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం బాధితురాలు లక్ష్మమ్మకు రేషన్ కార్డు ఇప్పించారు. కేవలం మూడు రోజుల్లో సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో మాట్లాడి రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందించిన ఎమ్మెల్యేకు లక్ష్మమ్మ



ఆనందభాష్పాలతో.చల్లగా బతుకు బిడ్డ అంటూ ఆశీర్వదించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో నిరుపేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, దోచుకొని దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటిని విడతలవారిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, ఆర్ ఐ శ్రీనివాస్, సర్పంచ్ కొమ్ము కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ సి నర్సింలు,ఉప సర్పంచ్, వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి మమత సూరి, శివగళ్ల సురేష్, బొమ్మగల్ల నర్సింలు, టైలర్ కృష్ణ, నాయకులు చంద్రపాల్ రెడ్డి, కావలి కృష్ణ,జిల్లెల్ల బాల్ రెడ్డి, పసుల బుచ్చయ్య, ఎదిరె శ్రీకాంత్ గౌడ్, కుందారం వెంకట్ రెడ్డి, చించేటి కృష్ణ, పిట్టల రాములు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నర్సంపేట ఎప్రిల్ 3( నమస్తే భారత్ ) :**
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, శుభ్రత, రోగుల సౌకర్యాలు తదితర అంశాలనుసమగ్రంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో శుభ్రతను కచ్చితంగా పాటించాలనీ, రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించాలనీ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడుఅందుబాటులో ఉంచాలని, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.
ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీవో ఉమారాణి, ఆసుపత్రి పర్యవేక్షకులు కిషన్ నాయక్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో తెలంగాణ ప్రభుత్వ సేవలు.. ఇక నుంచి మీ సేవ, ఇంటర్నెట్ సెంటర్ల చుట్టూ తిరగక్కర్లేదు!




ప్రస్తుతం మీ–సేవ పోర్టల్‌లో లభించే దాదాపు అన్ని సేవలు వాట్సాప్‌లో అందుతున్నాయి. కులం, ఆదాయం వంటి సర్టిఫికెట్లు, వాటి స్టేటస్ తెలుసుకోవడం దగ్గరి నుంచి మున్సిపల్ ట్యాక్స్‌ల చెల్లింపు వరకు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయి. రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాల వంటి కీలక శాఖల సమాచారం కూడా అరచేతిలోకి తెచ్చారు. హాయ్ అని ఒక్క మెసేజ్ చేస్తే చాలు ఆప్షన్లతో కూడిన మెనూ ప్రత్యక్షం అవుతుంది.
తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ సేవల వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఒక్క క్లిక్‌తో ప్రభుత్వ సేవలను.. మన అరచేతిలోకే తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతోంది. మీ–సేవ, ఇంటర్నెట్ సెంటర్ల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా.. సెల్‌ఫోన్‌లోనే చూసుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వ పాలనను.. ప్రజల చేతిలోకి తీసుకువచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మీ–సేవ ద్వారా అందే సేవలు, ఇంటర్, పది పరీక్షల హాల్ టికెట్లను ఇప్పటికే వాట్సాప్‌లో అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వం.. ప్రభుత్వ సేవలను కూడా డిజిటల్‌గా అందుబాటులోకి తెస్తోంది.
ఒక్కొక్కటిగా వివిధ శాఖల సేవలను కూడా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్‌తో లింక్ చేస్తోంది. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతీ సేవకు సంబంధించిన లింక్ ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో అరచేతిలోకి రానుంది. అదే సమయంలో భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ బోర్డులు కూడా ఈ వాట్సాప్‌నే వినియోగించేలా ప్లాన్లు కూడా జరుగుతున్నాయి. ఇక ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్ అయి వాట్సాప్‌లో అందుబాటులోకి వస్తే.. ఇంటర్నెట్ సెంటర్లు, మీ–సేవ సెంటర్ల చుట్టూ తిరిగే పని లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా ప్రజలకు సేవలు అందుతాయని అధికారులు పేర్కొంటున్నారు.
ఈ వాట్సాప్ సేవల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 80969 58096 అనే నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. గతంలో వేర్వేరు డిపార్ట్‌మెంట్‌లకు వేర్వేరుగా ఉన్న పోర్టల్‌లతో తీవ్ర గందరగోళం ఏర్పడగా.. దానికి స్వస్తి పలుకుతూ ఈ ఇంటిగ్రేటెడ్ విధానాన్ని తీసుకువచ్చి అన్ని సేవలకు ఒకే వాట్సాప్ నంబర్‌ను తీసుకువచ్చారు. ప్రజల ఫిర్యాదుల దగ్గరి నుంచి సర్టిఫికెట్ల జారీ వరకు అన్నింటినీ ఒకే దగ్గరికి చేర్చే విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. కేవలం సమాచారం కోసమే మాత్రమే కాకుండా నేరుగా సేవలు పొందే వేదికగా మార్చారు.
ఇటీవల పలు ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కు సంబంధించిన హాల్ ప్రస్తుతం మీ–సేవ పోర్టల్‌లో లభించే దాదాపు అన్ని సేవలు వాట్సాప్‌లో అందుతున్నాయి. కులం, ఆదాయం వంటి సర్టిఫికెట్లు, వాటి స్టేటస్ తెలుసుకోవడం దగ్గరి నుంచి మున్సిపల్ ట్యాక్స్‌ల చెల్లింపు వరకు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయి. రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాల వంటి కీలక శాఖల సమాచారం కూడా అరచేతిలోకి తెచ్చారు. హాయ్ అని ఒక్క మెసేజ్ చేస్తే చాలు ఆప్షన్లతో కూడిన మెనూ నంబర్, పుట్టిన తేదీ, పేరు వంటి వివరాలు ఎంటర్ చేయగానే హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే అవసరం కల్పించారు. రానున్న రోజుల్లో స్టేట్ లెవల్ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా వాట్సాప్‌లోనే అందించనున్నారు. రిజల్ట్స్ కూడా తెలుసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. ప్రభుత్వ మెసేజ్‌లు, అలర్ట్‌లు కూడా ఇదే వాట్సాప్ నంబర్ ద్వారా ప్రజలకు చేరునున్నాయి.ప్రస్తుతం మీ–సేవ పోర్టల్‌లో లభించే దాదాపు అన్ని సేవలు వాట్సాప్‌లో అందుతున్నాయి. కులం, ఆదాయం వంటి సర్టిఫికెట్లు, వాటి స్టేటస్ తెలుసుకోవడం దగ్గరి నుంచి మున్సిపల్ ట్యాక్స్‌ల చెల్లింపు వరకు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయి. రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాల వంటి కీలక శాఖల సమాచారం కూడా అరచేతిలోకి తెచ్చారు. హాయ్ అని ఒక్క మెసేజ్ చేస్తే చాలు ఆప్షన్లతో కూడిన మెనూ ప్రత్యక్షం అవుతుంది.
రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలుఅన్నింటినీ ఈ వాట్సాప్ చాట్‌బాట్‌కు లింక్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవడం.. అర్హతలు చెక్ చేసుకోవడం, రేషన్ కార్డులు, పెన్షన్ల జారీ మరింత సులభం కానుంది. లబ్ధిదారుల అకౌంట్లలో ప్రభుత్వం వేసే డబ్బుల సమాచారం కూడా వాట్సాప్ మెసేజ్‌లో అందించనున్నారు. ఒకే నంబర్‌తో రాష్ట్ర ప్రజలందరికీ అన్ని ప్రభుత్వ సేవలు అందేలా వన్ స్టాప్ షాప్ విధానాన్ని తీసుకురానున్నారు.

# నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలి

**డిసిఐసీని ఆశ్రయించిన బాధిత రైతులు**

**నమస్తే భారత్ :-తొర్రూరు**
ఆడ మగ వరి విత్తనాలు సాగు చేసి ఆదాయం గడిద్దామని ఆశపడ్డ రైతులు ఓ కంపెనీ విత్తనాలు వాడి నట్టేట మునిగారు.వరి గింజ పోసుకోక పంట నష్టం వాటిల్లడంతో బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించారు.బాధిత రైతులు ఆదివారం డివిజన్ కేంద్రంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డిసిఐసి) చైర్మన్ వింజమూరి సుధాకర్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే.నరసింహుల పేట మండలం పిచ్చిరాం తండాకు చెందిన లూనావత్ సుక్కి వెంకన్న, భూక్య శ్రీను ఈ యాసంగి సీజన్లో బేయర్ కంపెనీకి చెందిన ఆడ మగ వరి విత్తనాలను సాగు చేశారు. కౌలుకు తీసుకున్న 3 ఎకరాల భూమిలో సుమారు రూ.4 లక్షల పెట్టుబడితో పంట సాగు చేయగా వరి గింజ పోసుకోలేదు. పంట ఎదుగు బొదుగు లేక నష్టం వాటిల్లింది. ఆడ వరి పంట ముందుగా వచ్చి.మేలు రకం



వరి వెనుకకు రావడంతో పంట మొత్తం దిగుబడి లేకుండా వరి పైరు ఎదగకుండా కుంచించుకు పోయింది.బాధిత రైతులు సదరు కంపెనీ ఏజెంట్ ను ప్రశ్నిస్తే తమకేమి తెలియదని, నాణ్యమైన విత్తనాలే అందించామని, మీ అలసత్వం వల్లనే.పంట.దిగుబడిపోయిందని,తాము ఏమి చేయలేమని తేల్చి చెప్పారు.ఇరువురు రైతులు చెరో రూ. లక్షల రూపాయలు పంట నష్టపోయారు.నాసిరకం విత్తనాలు అందించిన విత్తన కంపెనీపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.ఈ సందర్భంగా డిసిఐసి జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో విత్తనాలు కొనుగోలు చేస్తే మోసాలకు తావు ఉండదన్నారు. విత్తనాలు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేస్తే తప్పకుండా రసీదులు.తీసుకోవాలన్నారు.రసీలు భద్రపరచుకుంటే మోసగించిన కంపెనీపై వినియోగదారుల సమాచార కేంద్రంలో ఫిర్యాదు చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. కంపెనీ నుంచి బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు

# ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**





**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
ప్రణాళిక లేని ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారుగురువారం పసర గ్రామపంచాయతీ ప్రజా పాలన గ్రామసభ రసవత్తరంగా కొనసాగింది ఈ సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పలు సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు ప్రభుత్వం అన్ని వర్గాల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు కోట మరియు శ్రీరామ్ పతి కాలువ క్రింద పంట పొలాలు ఎండిపోయాయని అన్నారు రైతులకు సాగునీరు అందించడంలో నీటిపారుదల శాఖ ఏ ఈ నీ నిలదీశారు అదేవిధంగా గత సంవత్సరం వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలకు ఒక రూపాయి కూడా నష్టపరిహారం అందలేదని అన్నారు ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వ విధానంపై అసహనం వ్యక్తం చేశారు ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ఒక ఎకరాకు కూడా పట్టా రాలేదని భూభారతి అమలు చేయడంలో ప్రభుత్వ విధానం లోపబూఇష్టంగా ఉన్నదని విమర్శించారు సదా బైనమాలపై నిలదీశారు కొత్త దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి పెన్షన్ రాలేదని మండిపడ్డారు గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత 45 రోజులకి వస్తుందని,గ్యాస్ సబ్సిడీ పడటం లేదని ప్రజలు ఆరోపించారు ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ పరిస్థితి ఘోరంగా ఉందని పేద బడుగు బలహీన వర్గాలు స్కూల్లలో చదువుతున్నారని స్కూలుకు రావటం లేదనే పేరుతో విద్యార్థులకు టిసి ఇచ్చి పంపించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలకు 25 ట్యాబులు వచ్చిన నేటి వరకు విద్యార్థులకు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు మూడో వార్డు సభ్యుడు ముప్పా రామారావు మాట్లాడుతూ రెండు మూడో వార్డులలో కరెంటు పోలు లేక ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఎస్సీ కాలనీలో కరెంటు వైర్లు కిందికి వేలాడబడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు ప్రజా పాలన నామ మాత్రమే అని ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ప్రజల సమయాన్ని వృధా చేశారని పలువురు విమర్శించారు గ్రామ సభకు అధికారుల హాజరు శాతం సరిగా లేదని సమాధానం దాటవేత ధోరణి ఉందని ప్రజలు విమర్శించారు.

# ఎలమంచి తండా గ్రామ సర్పంచ్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో



**గాలికుంట వ్యాధిపై అప్రమత్తం -- పశువులకు టీకాలు**

**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలోని ఎలమంచిలి తండాలో పశువుల రక్షణకు చర్యలు.ఎలమంచిలి తండాలో పశువులకు గాలికుంట వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పశు వైద్య సిబ్బంది గ్రామంలోని పశువులకు గాలికుంట వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు అందించారు. రైతులు, తమ పశువులను తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సర్పంచ్ సూచించారు.గాలికుంట వంటి వ్యాధులు వ్యాపిస్తే పశువులకు తీవ్రమైన నష్టం కలగవచ్చని, అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని వెటర్నరీ డాక్టర్ మనోహర్ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అన్నామలైకి బీజేపీ నో టిక్కెట్.. కారణం ఏమిటంటే..

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 27 మంది పార్టీ అభ్యర్థులను బీజేపీ శుక్రవారంనాడు ప్రకటించింది. కీలక నేతలైన పార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు నాగేంద్రన్, కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, తమిళిసై సౌందరరాజన్‌కు పార్టీ టిక్కెట్ దక్కినప్పటికీ, పార్టీ మాజీ అధ్యక్షుడు, కీలక నేత కె.అన్నామలైకి ఈ జాబితాలో చోటుదక్కలేదు.



అన్నామలై 2021 జూలై నుంచి ఏప్రిల్ 2025 వరకూ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడుగా ఉన్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో పోటీకి ఆయనను పార్టీ అధిష్ఠానం దూరంగా ఉంచింది. దీనిపై నాగేంద్రన్‌ను అడిగినప్పుడు, పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీ ప్రకటించిన 27 మంది కచ్చితంగా నెగ్గితీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్నామలై-బీజేపీ మధ్య దూరం పెరిగిందా అసెంబ్లీ ఎన్నికల్లో అన్నామలైకు టిక్కెట్ ఇవ్వకపోవడం వెనుక కారణాలపై తాజాగా చర్చజరుగుతోంది. బీజేపీ-అన్నాడీఎంకే మధ్య సీట్ల పంపకాలపై మొదట్నించీ అన్నామలై అసంతృప్తితో ఉన్నారు. దీనితోపాటు, బీజేపీ సునాయాసంగా నెగ్గే సీట్లను అన్నాడీఎంకే కేటాయించ లేదంటూ బీజేపీ అధిష్ఠానానికి ఆయన లేఖ రాశారు. ఈసారి పోటీకి తనను దూరంగా ఉంచాలని కూడా అధిష్ఠానాన్ని ఆయన కోరినట్టు చెబుతున్నారు. అన్నాడీఎ ంకేతో బీజేపీ పొత్తును అన్నామలై ఏనాడూ సమ ర్థించలేదు. ఎన్డీయేలోకి అన్నాడీఎంకే తిరిగి రావాలంటే అన్నామలైను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని పొత్తులకు ముందు బీజేపీ అధిష్ఠానం ముందు ఎడప్పాడి కె పళని స్వామి షరతు పెట్టినట్టు కూడా వచ్చాయి.

# టీవీకే చీఫ్ విజయ్ ఎన్నికల అఫిడవిట్లలో వ్యత్యాసాలు..

**చెన్నై, ఏప్రిల్ 03:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో.. అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. వివిధ పార్టీల నుంచి అభ్యర్థులు బరిలోకి దిగి.. తమ నామినేషన్లు దాఖలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. టీవీకే పార్టీ చీఫ్ విజయ్ సైతం తన నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ఎన్నికల్లో ఆయన.. పెరంబూర్, తిరుచురాపల్లి ఈస్ట్ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగారు. ఈ రెండు స్థానాల్లో దాఖలు చేసిన అఫిడవిట్‌లో వివరాలు వేర్వేరుగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో తనపై ఎలాంటి కేసులు లేవని విజయ్ స్పష్టం చేశారు.



తిరుచురాపల్లి ఈస్ట్ స్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు విజయ్ వివరించారని తెలిపారు. 2025లో పెరవల్లూరు పోలీస్ స్టేషన్‌లో విజయ్‌పై నమోదైన కేసును పెరంబూర్ ఫైలింగ్‌లో ఆయన వెల్లడించలేదు. అలాంటి వేళ.. ఈ వ్యత్యాసాలను స్పష్టం చేస్తూ సవరించిన అఫిడవిట్‌ను సమర్పించడం ద్వారా దిద్దుబాటు చర్యలకు ఒక్కటే మార్గమని ఈ సందర్భంగా విజయ్‌కు న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. విజయ్ తన అఫిడవిట్‌లో.. తన మొత్తం ఆస్తుల విలువ రూ.603.20 కోట్లు అని స్పష్టం చేశారు. వాటిలో రూ.213 కోట్లకుపైగా బ్యాంక్ డిపాజిట్లు ఉన్నాయని వివరించారు. వాటితో పాటూ అత్యంత ఖరీదైన కార్లు సైతం తనకు ఉన్నాయని.. వాటి వివరాలను తన ఎన్నికల అఫిడవిట్‌లో టీవీకే చీఫ్ విజయ్ ప్రకటించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23వ తేదీన ఒకే విడతలో జరగనున్నాయి.

# తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు.. అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ..

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులు మాత్రమే సమయం ఉండడంతో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ప్రధాన పార్టీలన్నీ ఇప్పటికే అభ్యర్థుల ప్రకటన, నామినేషన్ ప్రక్రియ, ప్రచారాలతో బిజీబిజీగా ఉన్నాయి. తాజాగా బీజేపీ సైతం తన అభ్యర్థులను ప్రకటించింది. 27 మందిని షార్ట్ లిస్ట్ చేస్తూ బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ-2026 అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. వీరిలో మైలాపూర్ నియోజకవర్గం నుంచి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు టికెట్ ఇచ్చింది పార్టీ అధిష్ఠానం. కోయంబత్తూరు నార్త్ నుంచి



వనతి శ్రీనివాసన్ పోటీ చేయనున్నారు. అవినాశి నుంచి డాక్టర్ ఎల్.మురుగన్‌కు అవకాశం ఇచ్చారు. తిరుప్పూర్ సౌత్ నియోజకవర్గం నుంచి ఎస్.థంగరాజ్, సత్తూర్ నుంచి నైనార్ నాగేంద్రన్, తిరుచెందూర్ నుంచి కె.ఆర్.ఎం.రాధాకృష్ణన్, విలవంకోడ్ నుంచి విజయధారణి పోటీ చేయనున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు పొత్తులో భాగంగా మట్నొత్తం 234 సీట్లకు గానూ బీజేపీకి 27 సీట్లు కేటాయించింది అన్నాడీఎంకే. అయితే, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలైకు సీటు దక్కకపోవడం చర్చనీయాంశమైంది.

కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే విడతలో జరగనున్నాయి.

# మాల్డా ఘటన ప్రధాన సూత్రధారితో సహా 35 మంది అరెస్టు

**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌లోని మాల్దాలో 'సర్' పరిశీలనకు వచ్చిన ఏడుగురు జ్యుడిషియల్ అధికారులను ఘెరావ్ చేసి, దాదాపు 9 గంటల సేపు నిర్బంధించిన ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తునకు ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఎన్ఐఏ టీమ్ దర్యాప్తును ప్రారంభించి ఈ ఘటనకు ప్రధాన సూత్రధారి, లాయర్ మోఫక్కరుల్ ఇస్లామ్‌తో సహా 35 మందిని అరెస్టు చేసింది. బాగ్డోగ్రా విమానాశ్రయం వద్ద పారిపో యేందుకు ప్రయత్నిస్తుండగా ఇస్లామ్‌ను అరెస్టు చేసినట్టు బెంగాల్ పోలీసులు చెబు తున్నారు .కాగా, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై కొందరు నిరసన వ్యక్తం చేయడంతో వారికి సాయపడేందుకు తాను వెళ్లాలని, నిరసనలకు నాయకత్వం వహించలేదని ఇస్లామ్ తెలిపారు. 'కోల్‌కతా నుంచి అలిపుర్దూర్ వెళ్తూ నిరసన ప్రదేశం సమీపంలో ప్రసంగించారు. ప్రధాన ఘటనలో పాల్గొనడం కానీ న్యాయవాదులను ఆపడం కానీ



చేయలేదు. నేషనల్ హైవేపై వెళ్తుండగా మేథాబరి వద్ద ఈ ఘటన జరిగింది. అందుకుగాను బాగ్డోగ్రా విమానాశ్రయం వద్ద నన్ను అరెస్టు చేశారు' అని ఇస్లామ్ తెలిపారు. అసలేం జరిగిందంటే..మాల్దాలోని కాలియాచక్ వద్ద నిరసనకారులు బుధవారం సాయంత్రం 3.30 గంటలకు సర్ పరిశీలకు వెళ్తుండగా జ్యుడిషియల్ అధికారులను సంఘ వ్యతిరేక శక్తులు ఘెరావ్ చేశాయి. తాగునీరు, ఆహారం లేకుండా తొమ్మిది గంటల సేపు నిర్బంధించాయి. పరిస్థితి తీవ్రం కావడంతో సుప్రీంకోర్టు జోక్యం అనివార్యమైంది. అనంతరం పశ్చిమబెంగాల్ డీజీపీతో కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడటంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. లాఠీచార్జి చేసి అల్లరి మూకను చెదరగొట్టి న్యాయాధికారులను విడిపించారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టి పశ్చిమబెంగాల్ అధికార యంత్రాంగాన్ని అభిశంసించింది. దీనిపై విచారణ జరిపిన నివేదిక ఇవ్వాలని, సీబీఐ లేదా ఎన్ఐఏతో దర్యాప్తు జరిపించాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలిచ్చింది. బెంగాల్‌లో కేంద్ర బలగాలను మోహరించాలని సూచించింది. కాగా, ఈ ఘటనను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఖండించారు. రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు, రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ కుట్ర ఆరోపించారు.

# ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా నిరసన గళం..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** ఆమ్ ఆద్మీ పార్టీలో విభేదాలు రోడ్డెక్కాయి. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా విడుదల చేసిన వీడియో సందేశం హాట్ టాపిక్ అయింది. రాజ్యసభలో తమ పార్టీకి కేటాయించిన సమయంలో తనను మాట్లాడకుండా అడ్డుకోవాలని ఆప్ నాయకత్వమే ప్రయత్నిస్తోందన్నారు. దీని కోసమే రాజ్యసభ సెక్రటేరియట్‌కు అధికారికంగా లేఖ రాసిందని కూడా ఆయన వెల్లడించారు.

'నా నోరు నొక్కినంత మాత్రాన, మీరు గెలిచినట్టుకాదు' అంటూ సొంత పార్టీకి రాఘవ్ సూచించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. ఓడించలేరన్నారు. పార్లమెంట్‌లో తాను



సామాన్యుడి గొంతుకగా నిలిచినందుకే తనపై ఈ ఆంక్షలు విధించారని రాఘవ్ పేర్కొన్నారు. తనను అణచివేయాలని చూస్తే ఊరుకోనని హెచ్చరిస్తూ, 'నన్ను శాంతంగా ఉన్న నది అనుకోవద్దు.. సమయం వస్తే వరదలా మారతాను' అని పార్టీ నాయకత్వానికి సవాల్ విసిరారు.

రాఘవ్ తీరుపై ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, సహా పలువురు తీవ్రంగా స్పందించారు. కేజ్రీవాల్ కష్టాల్లో ఉన్నప్పుడు రాఘవ్ చడ్డా లండన్‌లో ఉండి తప్పించుకున్నారని ఆరోపించారు. బీజేపీకి భయపడి ఆయన కేవలం 'సాఫ్ట్' ఇష్యూస్ (ఎయిర్‌పోర్ట్ ఫుడ్ వంటివి) మీద మాట్లాడుతున్నారని, అసలైన రాజకీయ పోరాటం చేయడం లేదని విమర్శించారు. ఇలా ఉండగా, పార్టీ ఆయన్ని రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఇదే ప్రస్తుత పరిణామాలకు తక్షణ కారణమైంది.

# బురఖా ధరించిన మహిళ.. గన్‌తో బెదిరించి జ్యుయలరీ షాపులో దోపిడీ

**లక్నో:** బురఖా ధరించిన మహిళ ఒక జ్యుయలరీ షాపులోకి వచ్చింది. బంగారు ఆభరణాల కొనుగోలు పేరుతో వాటిని పరిశీలించింది. ఉన్నట్టుండి గన్ గురిపెట్టింది. ట్రేలో ఉన్న బంగారు నగలు తీసుకుని పారిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో రుదౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అగర్వాల్ కాంప్లెక్స్‌లో ఉన్న జ్యుయలరీ షాపులోకి బురఖా ధరించిన ఒక మహిళ వచ్చింది. కొన్ని నగలను పరిశీలించింది. ఆ తర్వాత అకస్మాత్తుగా




తుపాకీ చూపించింది. ట్రేలో ఉన్న బంగారు నగలు తీసుకుని పారిపోయింది.కాగా, ఇది చూసి జ్యుయలరీ షాపు యజమాని షాక్ అయ్యాడు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలి ంచారు. జ్యుయలరీ షాపులోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలి చారు. మరోవైపు నింది తుం ాలిని గుర్తించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆమెను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఆ మహిళ వినియోగించిన పిస్టల్ నకిలీ కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. జ్యుయలరీ షాపులోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# సెలవుల ఎఫెక్ట్.. విమాన చార్జీలకు రెక్కలు

**చెన్నై:** గుడ్‌ఫ్రైడేతో పాటు శని, ఆదివారాలు కలిసి వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. దీంతో నగర వాసులు తమ సొంతూళ్ళకు క్యూకట్టారు. దీని కారణంగా విమానాశ్రయాలన్నీ కిటకిటలాడుతున్నాయి.. కాగా రద్దీ దృష్ట్యా విమాన చార్జీలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. అనేక రూట్లలో ప్రయాణ చార్జీలను విమానయాన సంస్థలు పెంచేశాయి. రాష్ట్రంలో వరుసగా మూడు రోజుల సెలవులు రావడంతో విహారయాత్రలకు, సొంతూళ్ళకు నగర పయనమవుతున్నారు. అయితే, రైళు బస్సుల్లో రిజర్వేషన్ టిక్కెట్లు అందుబాటులో లేకపోవడంతో విమాన టిక్కెట్లను రిజర్వేషన్ చేసుకునేందుకు ఆసక్తి చూపారు.

దీంతో విమాన చార్జీలను విమాన సంస్థలు ఒక్కసారిగా పెంచేశాయి. ముఖ్యంగా చెన్నై నుంచి తూత్తుకుడి, మదురై, కోయంబత్తూరు, తిరుచ్చి, సేలం, కొచ్చి, బెంగుళూరు, హైదరాబాద్‌తో పాటు పలు ఉత్తరాది నగరాలకు వెళ్ళే విమానాల్లో చార్జీలు విపరీతంగా పెంచేశారు. ప్రధానంగా చెన్నై తూత్తుకుడి ప్రాంతాల మధ్య



కనిష్టంగా రూ.6,503గా ఉండే ప్రయాణ చార్జీ ఇపుడు రూ.17,021కి చేరింది. అలాగే, చెన్నై మదురై మధ్య రూ.13,147 (సాధారణ రోజుల్లో రూ.5,467), చెన్నై-తిరుచ్చి మధ్య రూ.5,615 మధ్య రూ.16,496 (రూ.4 966), చెన్నై సేలం మధ్య రూ.5,051 (రూ.4 ,088), చెనై కొచ్చిన్ మధ్య రూ.18,071 (రూ.4,840), చెన్నై - బెంగళూరు మధ్య రూ.16,496 (రూ.3,071), చెన్నై హైదరాబాద్ మధ్య రూ.19,453 (రూ.4,7 79)మేర పెంచేశారు. అయినప్పటికీ చాలా మంది విమాన ప్రయాణాలకు ఆసక్తి చూపడంతో విమానాశ్రయాల్లో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ కారణంగా ఎయిర్‌పోర్టుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటుచేసి, నిఘా పెంచారు. చెన్నై: తిరుచ్చి విమానాశ్రయం నుంచి మలేసియా, సింగపూర్, మస్కట్, ఒమన్, దుబాయ్, అబుదాబి తదితర దేశాలకు విమాన సేవలు అందుబాటులో ఉన్నాయి. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఆ దేశాలకు విమాన సేవలు రద్దు చేశారు. ఈ నేపథ్యంలో, తిరుచ్చి నుంచి సౌదీ మీదుగా కువైట్‌కు కొత్త విమాన సేవలు నడుపనున్నట్లు జెజీరా విమాన సంస్థ ప్రకటించింది. ఈ ప్రకారం, ఈ నెల 7వ తేది నుంచి మంగళ, ఆదివారాల్లో రాత్రి 8.25 గంటలకు కువైట్ నుంచి బయల్దేరే విమానం తిరుచ్చి విమానాశ్రయానికి ఉదయం 4.40 గంటలకు వచ్చి చేరుతుంది. మరుమార్గంలో, తిరుచ్చి విమానాశ్రయం నుంచి బుధ, ఆదివారాల్లో ఉదయం 5.25 గంటలకు బయల్దేరే విమానం రాత్రి 8.25 గంటలకు కువైట్ చేరుకుంటుందని సంస్థ తెలిపింది.

# అణు సామర్ధ్యం కలిగిన సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిదమాన్.. భారత నౌకాదళంలోకి చేరిక

**న్యూఢిల్లీ:** భారత నావికాదళం మరింత బలపడింది. ఐఎన్ఎస్ అరిదమాన్ అనే అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్ శుక్రవారం భారత నావికాదళంలోకి చేరింది. ఇది అణుశక్తి కలిగిన బాలిస్టిక్ మిస్సైల్స్‌ను మోసుకెళ్లగలదు. నావికాదళంలో అణు సామర్థ్యాన్ని పెంచాలన్న భారత లక్ష్యంలో భాగంగా దీన్ని తయారు చేశారు. ఐఎన్ఎస్ అరిదమాన్.. ఇప్పటికే ఈ తరహా సామర్థ్యం కలిగిన ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అగిఘాట్ అనే సబ్‌మెరైన్ల సరసన చేరింది. మొదటి సబ్‌మెరైన్ 2016లో, రెండోది 2024లో నావికాదళంలోకి చేరాయి. ప్రపంచంలో ఇలా అణుసామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్స్ (జలాంతర్గాములు) ఉన్న దేశాలు అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా మాత్రమే. షిప్ సబ్‌మెర్సిబుల్ బాలిస్టిక్ న్యూక్లియర్ (ఎస్ఎస్‌బీఎన్) ప్రోగ్రాంలో




భాగంగా వీటిని తయారు చేస్తోంది ప్రభుత్వం. ఇవి దేశీయంగా తయారైన సబ్‌మెరైన్స్. 2009 నుంచి వీటిని తయారు చేస్తోంది. ఐఎన్ఎస్ అరిదమాన్ ఇప్పటికే సముద్రంలో పలు ట్రయల్స్ పూర్తి చేసుకుంది. ఇండియా ఇప్పటికే భూతల, గగనతల అణుసామర్థ్యం కలిగి ఉంది. అందుకే ఇప్పుడు సముద్ర జలాల్లోంచి అణ్వాయుధాల్ని ప్రయోగించే సామర్థ్యంపై దృష్టిపెట్టింది. ఇంకోవైపు, ఈ రోజే తారాగిరి అనే మరో యుద్ధనౌక కూడా జలప్రవేశం చేసింది. దీంతో ఈ భారీ నౌక కూడా ఇప్పుడు నావికాదళంలోకి చేరింది. విశాఖపట్నంలోని నేవల్ డాక్ యార్డ్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ నౌకను నావికాదళంలోకి చేర్చారు. ఇది స్టెల్త్ సామర్థ్యం కలిగి ఉంది. అంటే శత్రువుల రాడార్‌కు, నిఘాకు దొరకకుండా పని చేస్తుంది. అలాగే, శత్రువుల జాడను సులభంగా కనిపెట్టగలదు. ఈ విషయంలో కూడా అమెరికా, యుకే, రష్యా, ఫ్రాన్స్, చైనా తర్వాత ఈ జాబితాలో ఇండియా చోటు దక్కిం చుకుంది. ఇది ప్రాజెక్ట్ 17గా కింద నిర్మించిన నాల్గవ యుద్ధ నౌక. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పు, 6,670 టన్నుల బరువు కలిగి ఉంది. దాదాపు 75 తయారైంది.

# భార్య మెడను కాలుతో తొక్కి.. దారుణంగా హత్య చేసిన బిల్డర్

**బెంగళూరు:** డబ్బు విషయంపై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన బిల్డర్ అయిన భర్త, భార్య మెడను కాలుతో తొక్కి చంపాడు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చి లొంగిపోయాడు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగి ంది. నాగసాంద్ర ప్రాంతంలో నివసించే ధారియప్ప బిల్డర్. ఇంటి ఖర్చుల కోసం ఉంచిన రూ.2 లక్షలు తన సోదరుడికి ఇవ్వాలని అతడు భావించాడు. కాగా, గురువారం ఈ విషయంపై 35 ఏళ్ల భార్య కావ్య,



ధారియప్ప మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన అతడు భార్యను కొట్టాడు. కిందపడిన కావ్య మెడను కాలితో బలంగా తొక్కడంతో ఆమె చనిపోయింది. ధారియప్ప తన భార్య మృతదేహం వద్ద రెండు గంటలపాటు ఉన్నాడు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఆ ఇంటికి చేరుకుని అతడ్ని అరెస్ట్ చేశారు. మరోవైపు ఆ దంప తులకు ఇద్దరు పిల్లలు ఉన్నారని పోలీస్ అధికారి తెలిపారు. కుమారుడు పదో తరగతి, కుమార్తె ఇంటర్ చదువుతున్నట్లు చెప్పారు. ఈ సంఘటన జరిగినప్పుడు పిల్లలిద్దరూ ఇంట్లో లేరని వివరించారు. ధారియప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# క్షిపణి శకలాలు పడి.. అబుదాబిలో ఐదుగురు భారతీయులకు గాయాలు 5

**అబుదాబి:** యూఏఈ రాజధాని అబుదాబిలో మరో ఐదుగురు భారతీయులు గాయపడ్డారు. క్షిపణి శకలాలు పటడంతో 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురు భారత పౌరులు కాగా, మిగతా వారు నేపాల్ జాతీయులు. శుక్రవారం అబుదాబిలోని గ్యాస్ ప్లాంట్‌పై ఇరాన్ దాడి చేసింది. ఆ క్షిపణులను ఎయిర్‌డిఫెన్స్‌తో అడ్డుకున్నట్లు యూఏఈ అధికారులు తెలిపారు. అజ్బాన్ ప్రాంతంలో క్షిపణి శకలాలు పడినట్లు పేర్కొన్నారు.

కాగా, క్షిపణి శకలాలు పడటంతో 12 మంది వ్యక్తులు గాయపడినట్లు అబుదాబి మీడియా



కార్యాలయం తెలిపింది. ఐదుగురు భారతీయులు, ఆరుగురు నేపాల్ జాతీయులు స్వల్పంగా గాయపడినట్లు పేర్కొంది. మరో నేపాల్ జాతీయుడు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. ఆ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టారని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అబుదాబి మీడియా వెల్లడించింది.

మరోవైపు మార్చి 26న అబుదాబిలోని స్వీహాన్ ప్రాంతంలో క్షిపణి శకలాలు పడ్డాయి. ఈ సంఘటనలో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. మరణించిన ఇద్దరిలో ఒక భారతీయ పౌరుడు ఉన్నాడు.

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# అర్ధరాత్రి దారి తప్పిన బాల్యం: చదువుకోవాల్సిన వయసులో ఇవేం పనులు

**నంద్యాల జిల్లా :** పుస్తకాలు పట్టాల్సిన చేతులు.. తాళాలు పడుతున్నాయి. బడికి వెళ్లాల్సిన పాదాలు.. నేరాల బాట పడుతున్నాయి. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో ముగ్గురు పాఠశాల విద్యార్థులు చేసిన పని ఇప్పుడు స్థానికంగా పెను సంచలనంగా మారింది. కూరగాయల మార్కెట్‌లో వీరు సాగించిన చోరీ పర్వం సీసీ కెమె రాల్లో రికార్డు కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయం.. అర్ధరాత్రి సరిగ్గా 2:30 గంటల ప్రాంతంలో



ఈ ముగ్గురు విద్యార్థులు ఆత్మకూరులోని కూరగాయల సంత మార్కెట్‌లోకి ప్రవేశించారు. ఎవరూ గమనించడం లేదనే ధీమాతో చాలా చాకచక్యంగా లోపలికి దూరి అందినకాడికి దోచుకున్నారు. తమ నేరం బయట పడకూడదని అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసేందుకు కూడా ప్రయత్నించారు. అయితే, అప్పటికే వారి కదలికలన్నీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. యూనిఫాంలోనే చోరీకి యత్నం.. స్కూల్ యూనిఫాంలో ఉన్న విద్యార్థులు అర్ధరాత్రి వేళ ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. వీరు కేవలం జల్సాల కోసం ఈ పని చేస్తున్నారా? లేక వీరి వెనుక ఎవరైనా పెద్దల హస్తం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అల్లారు ముద్దుగా పెంచాల్సిన పిల్లలు ఇలా పెడదారి పట్టడం చూసి తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. "పిల్లల నడవడికపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలి. స్కూల్ వయసులోనే దొంగతనాలకు అలవాటు పడటం సమాజానికి ప్రమాదకరం" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, ఆ విద్యార్థులను గుర్తించాలని కోరుతున్నారు.

## మాచర్లలో మహిళా అత్యాచారం.. కాళ్లు, చేతులు కట్టేసి పాశవికంగా దాడి



**అమరావతి :** ఏపీలోని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఒంటరి మహిళపై దుండగుడు అత్యాచారంచేసి పాశవికంగా హింసకు గురిచేసిన ఘటన సంచలనం కలిగించింది. ఈ ఘటనపై ప్రభుత్వం అదనపు ఎస్పీ స్థాయి అధికారిని విచారణ అధికారిగా నియమించింది .సత్తెనపల్లికి చెందిన మహిళ ఉద్యోగం చేస్తూ మాచర్లలో ఒంటరిగా ఉంటుంది. గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఆమె సత్తెనపల్లికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను వివస్త్రను చేసి, కాళ్లు చేతులు కట్టేసి, దారుణంగా హింసించి పరారయ్యాడు. బాధితురాలిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో అనుమానితుడిని గుర్తించిన పోలీసులు
అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

# జగన్ పై ఆమె రెచ్చిపోతుంటే చీమ కుట్టలేదా వైసీపీకి సాయిరెడ్డి ప్రశ్న..

**అమరావతి :** ఒకప్పుడు పార్లమెంట్ లో వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత హోదాలో ఉంటూ, ప్రత్యర్థులు వైఎస్ జగన్ పై పల్లెత్తు మాట అన్నా అంతకు పదింతలు కౌంటర్లు వేసిన విజయసాయిరెడ్డి ఇప్పుడు తన మాజీ పార్టీ ఎంపీలపై అలాంటి సెటైర్లే వేశారు. గతేడాది ఎంపీ పదవికీ, పార్టీ కీ, రాజకీయాలకు గుడ్ బై చెప్పేసిన సాయి ంరెడ్డి.. మళ్లీ తాజాగా తెరపైకి వచ్చి రాజ కీయాల్లో కొనసాగుతానని యూటర్న్ తీసు కున్నారు. అందుకు



తగ్గట్టుగానే ఇవాళ రాజకీయ విమర్శలకు దిగారు.
నిన్న రాజ్యసభలో ఏపీ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ రూపొందించిన విభజన చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ చర్చలో బిల్లుకు మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ జగన్ పై తీవ్ర విమర్శలకు దిగారు. అప్పట్లో జగన్ ను అమరావతి అంటావా, కమ్మరావతి అంటావా అని తాను నిలదీసినట్లు తెలుగులో గుర్తుచేసుకున్నారు. అప్పట్లో జగన్ వైఖరిని తాము ఎలా వ్యతిరేకించామో చెప్పుకునేందుకు రేణుక ఈ వ్యాఖ్యలు చేశారు. సాక్షాత్తు మీ వైసీపీ పార్టీ అధ్యక్షుడి పైన రాజ్యసభలో ఒక కాంగ్రెస్ ఎంపీ ఇలా నోరు పారేసుకుంటుంటే వైసీపీ ఎంపీ లకు చీమకుట్టినట్లైనా అనిపించలేదా అడ్డుకోరా ఖండించరాఅయితే రేణుకా చౌదరి ఈ వాఖ్యలు చేస్తున్నప్పుడు సభలోనే ఉన్న వైసీపీ ఎంపీలు మాత్రం స్పందించలేదు. ఆ తర్వాత బయటికి వచ్చి కూడా ఖండించలేదు.

## టీటీడీకి మినీ ట్రక్ విరాళంగా అందజేత



**తిరుమల :** తిరుమల దేవస్థానానికి అశోక్ లేల్యాండ్ సంస్థ శుక్రవారం టీటీడీకి రూ. 8.75 లక్షలు విలువైన దోస్త్ ప్లస్ ఎక్సెల్ మినీ ట్రక్ విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ఏరియా మేనేజర్ మహ్మద్ నజీరుద్దిన్ శ్రీవారి ఆలయం ఎదుట వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి వాహనం తాళాలను అందజేశారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి .

## చిత్తూరులో దారుణం.. యువకుడిని హత్య చేసి చెరువులో పడేసిన దుండగులు



**చిత్తూరు, ఏప్రిల్ 3:** చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. మొదలపల్లి గ్రామానికి చెందిన లవ కుమార్ (28) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని సమీప చెరువులో పడేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.
స్థానికుల సమాచారం ప్రకారం.. లవకుమార్ గత కొంత కాలంగా అమర్ రాజా అనే కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హతమార్చి, మృతదేహాన్ని సమీపంలోని చెరువులో పడేశారు. చెరువులో మృతదేహం తేలడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# కొత్త పెన్షన్ల మంజూరు వీరికే, అర్హుల జాబితా పంపిణీ ఆ రోజు నుంచే

**అమరావతి :** కొత్త పెన్షన్ల కోసం వేచి చూస్తున్న వారికి గుడ్ న్యూస్. కొత్త పెన్షన్ల పంపిణీ పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ లో చేసిన ప్రకటనకు అనుగుణంగా కొత్త పెన్షన్ల మం జూరు ప్రక్రియ పైన కసరత్తు మొదలు పెట్టి ంది. చాలా కాలంగా రాష్ట్రంలో కొత్త పెన్షన్ల కోసం పెద్ద సంఖ్యలో లబ్దిదారులు వేచి చూస్తు న్నారు. కాగా, 2026–27 ఆర్థిక సంవ త్సర ంలో కొత్త గా రెండు లక్షల మందికి పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో.. ఇప్పుడు వీరికి అమలు విషయం పైన తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త పెన్షన్ల మం జూరు పై ప్రభుత్వం కసరత్తు



ప్రారంభించింది. త్వరలో రెండు లక్షల మందికి చేయూత పింఛన్లను పంపిణీ చేసేందుకు మార్గదర్శకాలు ఖరారయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 42.23 లక్షల మంది వివిధ కేటగిరీల్లో చేయూత పిం ఛన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతు వులు, ఒంటరి మహిళలు, గీత–చేనేత కార్మి కులు, హెచ్ఐవీ బాధితులకు నెలకు రూ. 2, 016 అందుతోంది. దివ్యాంగులకు మాత్రం రూ. 4,016 పింఛన్ ఇస్తున్నారు. కాగా, కొత్త పింఛన్ల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు సుమారు 12 లక్షల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో వృద్ధాప్య పి ంఛన్ కోసం మాత్రమే 4 లక్షల మంది దరఖాస్తు చేశారు. వితంతు, ఒంటరి మహిళలు 3.5 లక్షలు, గీత–చేనేత కార్మికులు 3 లక్షలు, దివ్యాంగు ల విభాగంలో సుమారు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. వీరిలో అర్హులైన 2 లక్షల మందిని ఎంపిక చేయడం ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు రెండు లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో వివరాలు సేకరిస్తూ.. అర్హతలపై సమీక్ష జరుగుతోంది. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు కఠిన వడపోత ప్రక్రియ చేపట్ట నున్నాయి. ఈ ప్రక్రియ పూర్తైన వెంటనే.. జూన్ 2 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. తాజాగా అసెంబ్లీలోనూ కొత్త పెన్షన్ల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

## మచిలీపట్నం పోలీసులు, మున్సిపల్ అధికారులపై ఆగ్రహం.. పేర్ని నానిపై కేసు నమోదు



**అమరావతి :** వైసీపీ మాజీ మంత్రి పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మచిలీపట్నంలో కొబ్బ రితోట ప్రాంతంలో చేపట్టిన అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిన్న అధికారులు కూల్చివేశారు. ఈ క్రమంలో తన అనుచరులతో కలిసి అక్కడకు చేరుకుని అధికారులపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పేర్ని నానిపై పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆయనపై కేసు నమోదైంది.
మంత్రి కొల్లు రవీంద్రకు తొత్తులుగా పనిచేస్తూ.. నోటీసులు ఇవ్వకుండానే ప్రజల ఇళ్లను కూల్చడంపై మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు మీద ఆగ్రహం వ్యక్తంచేశారు. 2029లో జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ సంగతి చూస్తానని బెదిరించారు. కొల్లు రవీంద్రకు తొత్తులుగా పనిచేసే ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టేది లేదని పేర్ని నాని వార్నింగ్ ఇచ్చారు. కొల్లు రవీంద్ర గుర్తుపెట్టుకో.. నువ్వు చెప్పావని ఇల్లు కూల్చేందుకు కాపలాగా వచ్చిన సీఐ, ఎస్సైలను మళ్లీ బందరు తీసుకొస్తా.. వాళ్లనే కాపలాగా పెట్టి.. నీకు ఇలాగే చూపిస్తానని హెచ్చరించారు. ఇప్పుడు ఇళ్లను కూల్చేందుకు వచ్చిన అధికారులను ఎవరినీ వదలమని.. వాళ్ల సంతి చూస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వారిని బందరు తీసుకొచ్చి మరీ కొల్లు రవీంద్ర ఇంటిని కూల్చేస్తామని అన్నారు. జేసీబీలు, గునపాలు తిగితే ఎలా ఉంటుందో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు చైదరికి తెలిసేలా చేస్తానని తేల్చిచెప్పారు. బందరు నుంచి వెళ్లిపోయి.. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా అసిస్టెంట్ సంగతి చూస్తానని అన్నారు.

# మండుతున్న ఎండల వేళ పిడుగులు, భారీ వర్షాలు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక

**అమరావతి :** వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. మండుతున్న వేళ అకాల వర్షాలు రెండు రాష్ట్రా ల్లో కొనసాగుతున్నాయి. తాజాగా ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ఏపీలోని పలు జిల్లాలకు పిడుగు పాటు హెచ్చరిక చేసింది. రాగల మూడు గంటల్లో అల్లూరి, పోలవరం జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అలర్ట్స్ జారీ అయ్యాయి. ఇదే సమయంలో 40–60కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏపీ, తెలంగాణలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. ఓ వైపు ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుంటే... మరోవైపు అక్కడక్కడ వర్షాలు సైతం కురుస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దాని పరిసర ప్రాంతాలపై ఒక ఉపరితల ఆవర్తనము సగటు సముద్ర మట్టానికి 1.5 నుండి 3.1 కిలోమీటర్ల మధ్య ఎత్తులో విస్తరించి ఉన్నది. వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావ రణం పై అలర్ట్స్ జారీ చేసింది. శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. పలు జిల్లాలకు వర్షాల హెచ్చరికఅదే విధంగా ఉరుములతో కూడిన



మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని చెప్పిన విపత్తుల నిర్వహణ శాఖ... ఈదురు గాలులు గంటకు 30–40 కిలోమీటర్లు వేగముతో వీస్తాయని అప్రమత్తం చేసింది. శని, ఆదివారాల్లో దక్షిణ కోస్తాలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంటుందని పేర్కొంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. ఈదురు గాలులు గంటకు 30–40 కిలోమీటర్లు వేగముతో వీస్తాయని అంచనా వేసింది. అదే విధంగా రానున్న మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. చాలా జిల్లాల్లో శుక్రవారం.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా గా వెల్లడించారు.

## విశాఖ రైల్వే జోన్ పరిధిలో కీలక మార్పులు, ప్రధాన మార్గం విలీనం


**విశాఖ :** రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ రైల్వే జోన్ పరిధిలో కీలక మార్పులు చేసింది. కొంత కాలంగా వస్తున్న డిమాండ్ కు అను గుణంగా నిర్ణయం వెల్లడించింది. పలాస– ఇచ్ఛాపురం సెక్షన్ విశాఖ ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న దక్షిణా కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి తీసుకొస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మార్గం వాణిజ్య పరంగా కీలకంగా ఉంది. ఇప్పుడు తాజా నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరింది. ఈ నిర్ణయం ద్వారా ఏడు స్టేషన్లు విశాఖ జోన్ పరిధిలోకి రానున్నాయి. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలో కొత్త మార్పులు జరిగాయి. తాజాగా రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పలాస– ఇచ్ఛాపురం సెక్షన్ విశాఖ జోన్ పరిధిలోకి తీసుకొస్తూ రైల్వేశాఖ ఆదేశాలు జారీ చేసింది. కొత్త జోన్ ఏర్పాటు అయినా ఈ సెక్షన్ పరిధిలోని ప్రయాణీకుల రాకపోకలు ఈస్టోకోస్ట్ రైల్వే జోన్‌పై ఆధారపడాల్సి ఉంటుందని తెలిసి అంతా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు రెండు జోన్‌లలో ఉండటం వల్ల రవాణా పరంగా చాలా ఇబ్బందులు పడాల్సి ఉం టుంది. ఇప్పటికే ఒడిశాకు ఆనుకొని ఉన్న కొన్ని ప్రాంతాలు పడుతున్న ఇబ్బందులు తెలిసిన ఇక్కడి రాజకీయ నాయకులు కూడా విశాఖ జోన్‌లో పలాస– ఇచ్ఛాపురం సెక్షన్‌ను కలపాలని డిమాండ్ చేశారు. దీంతో.. పలాస–ఇచ్ఛాపురం సెక్షన్‌ను విశాఖ జోన్‌లో భాగం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను విశాఖ కేంద్రం నాలుగు డివిజన్లతో ఏర్పాటు చేశారు. అవి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, విశాఖ డివిజన్. ఇప్పటి వరకు ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస–




ఇచ్ఛాపురం సెక్షన్‌ను ఇకపై విశాఖపట్నం డివిజన్‌లో భాగం అయ్యాయి. ఈ నిర్ణయం 7 రైల్వేస్టేషన్లు ఇక నుంచి విశాఖ పరిధిలోకి రానున్నాయి. ఇక.. ఎప్పటి నుంచో ఉన్న వాల్తేరు డివిజన్‌ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖపట్నం డివిజన్‌గా చేశారు. మరో భాగాన్ని ఒడిశాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ చేశారు. ఈ రాయగడ కేంద్రాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లోనే ఉంచారు.

## అనకాపల్లి జిల్లాలో బైక్‌ను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు.. ముగ్గురు పెయింటర్లు దుర్మరణం

**అనకాపల్లి:** అనకాపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం కూడలి వద్ద జాతీయ రహదారిపై ఓ బైక్‌ను ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ముగ్గురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే.. ఎలమంచిలి మండలం పురు షోత్తపురం గ్రామానికి చెందిన బంగారు నాని(24), ఏటికొప్పాకకు చెందిన ఇల్లకు గోవి ందు (25), పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ (16) పెయింటర్లుగా ఉపాధి పొందుతున్నారు. ఈ ముగ్గురు పురుషో త్తపుర ంలోని అమ్మవారి జాతర చూసేందుకు గురువారం రాత్రి 10 గంటలకు



వెళ్లారు. తిరిగి వస్తుండగా దుర్గాప్రసాద్‌ను దించేందుకు పోతిరెడ్డిపాలెం గ్రామానికి వెళ్లారు. ఈ క్రమ ంలోనే గ్రామ కూడలి వద్ద వీరి బైక్‌ను విజ య వాడ వైపు వెళ్తున్న బస్సు ఢీకొట్టింది.

# రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాల జిల్లాలో ఆయన మీడియా సమా వేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకో వడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరి స్థితి ఎదుర్కొంటుందని జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు.

# ఇసుక తవ్వకాల ఆదాయంపై వాస్తవాలు బయటపెట్టాలి: క్రిశాంక్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు (2014కు ముందు) కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం ?39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు.తెలంగాణ పర్యాటకం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం ?3 నుంచి ?100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని



పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం "సాండ్ మాఫియా" చేతుల్లోకి వెళ్లిపోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు.

తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# వివాహేతర సంబంధాల్లో రెండో స్థానంలో హైదరాబాద్.. తాజా సర్వేలో..

హైదరాబాద్:ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివాహేతర సంబంధాలు పెరుగుతున్నాయి. ఇంత బిజీ లైఫ్ లోనూ వివాహేతర సంబంధాలు పెరగడానికి చాలా కారణాలే ఉన్నాయి. అయితే వివాహేతర సంబంధాల్లో మన దేశంలో బెంగళూరు తొలి స్థానంలో ఉన్నట్లు గ్లీడెన్ అనే డేటింగ్ యాప్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. వివాహేతర సంబంధాల కోసం మాత్రమే ఏర్పాటు చేసిన ఈ సైట్ లో భారత యూజర్ల సంఖ్య 40 లక్షలు దాటింది. ఈ విషయాన్ని గ్లీడిన్ డేటింగ్ యాప్ వెల్లడించింది.అయితే తాజా సర్వే ప్రకారం మొత్తం యూజర్లలో దాదాపు 18 శాతం ఒక్క బెంగళూరు నుంచే ఉన్నారు. ఇక రెండో స్థానంలో హైదరాబాద్ ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ, ముంబై, పుణె ఉన్నాయి. ఈ నేపథ్యంలో అర్బన్ నగరాల్లో వివాహేతర సంబంధాలు ఏ విధంగా పెరుగుతున్నాయో అర్థం అవుతోంది. అలాగే దేశంలోని టైర్ 2 నగరాల్లోనూ యూజర్లు పెరుగుతున్నట్లు గ్లీడెన్ సంస్థ తన సర్వేలో వెల్లడించింది. ఇది ఒక కల్చరల్ షిఫ్ట్ గా ఆ డేటింగ్ యాప్ భావిస్తోంది. ఈ యూజర్లలో చాలా మంది ఇప్పటికే పెళ్లి అయినవాళ్లు, లాంగ్ టర్మ్ రిలేషన్ షిప్ ను కొనసాగిస్తున్నవాళ్లే ఉండటం గమనార్హం. ఇక గ్లీడెన్ డేటింగ్ యాప్ ద్వారా ప్రస్తుతం మెట్రో నగరాల్లో విస్తరిస్తున్న కల్చర్ పై స్పష్టత వస్తోంది. ఇక గ్లీడెన్ డేటింగ్ యాప్ లో



యూజర్లలో 65 శాతం మంది పురుషులు ఉండగా 35 శాతం మంది మహిళలు ఉన్నారు. అయితే మహిళలు ఈ డేటింగ్ యాప్ లో జాయిన్ అవ్వడం క్రమంగా పెరుగుతోందని గ్లీడెన్ పేర్కొంది. గత రెండేళ్లలో మహిళా యూజర్ల సంఖ్య 148 శాతం పెరిగినట్లు స్పష్టం అవుతోందని తెలిపింది. అయితే ఈ యాప్ లో మహిళలకు ఫ్రీ యాక్సెస్ ఇవ్వడంతోనే ఆ సంఖ్య పెరుగుతుందని ఓ అభిప్రాయం.ఇక గ్లీడెన్ డేటింగ్ యాప్ లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్యలో అలాగే రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో అధిక సంఖ్యలో యూజర్లు యాక్టివ్ ఉంటున్నారు. పురుషులు.. 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉన్న మహిళలను కోరుకుంటున్నారు. అయితే మహిళలు మాత్రం 30 నుంచి 40 ఏళ్ల ఉండి.. ఆర్థికంగా ఉన్న డాక్టర్లు, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, చార్టెడ్ అకౌంటెంట్స్ నే ఎంచుకుంటున్నట్లు చేసింది.


# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు.. ఇద్దరు సబ్ రిజిస్ట్రర్ల వద్ద నగదు,డాక్యుమెంట్లు స్వాధీనం



వరంగల్ : వరంగల్ సబ్ రిజిస్ట్రర్ కార్యాల యంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, డాక్యుమెంట్లు ఇద్దరు సబ్ రిజిస్ట్రర్ల నుంచి స్వాదీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రర్-1 జమాలపురం రామనరసి ంహరావు, సబ్ రిజిస్ట్రర్-2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వా ధీనం చేసుకుని పరిశీలించారు.

ఇద్దరు అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో జరి పిన ఫోన్ పే పరిశీలించగా సుమారు రూ.42 లక్షలు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 70 రిజిస్ట్రేషన్ కాని డాక్యు మెంట్లను పరివీలించారు. అదే విధంగా ఇద్దరు ఇళ్ల నుంచి రూ.24.61 లక్షల నగదును, 819.500 గ్రాముల బంగారు ఆభరణాలను, 2.600 కిలో గ్రాముల వెండి ఆభరణాలను, రూ.30 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు.

# కరీంనగర్ బైపాస్‌పై ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరు మృతి, మరొకరి పరిస్థితి విషమం



కరీంనగర్:కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణ ించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది .ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాౖ తులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో కారు ఒకవైపు భాగం మొత్తం నుజ్జునుజ్జయ్యింది. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు..మృతులను సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఎండీ అదునాన్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఇక ఎండీ అబ్రార్ కారులో నుంచి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# కల్తీ మామిడి పండ్లపై హెచ్-ఫాస్ట్ నిఘా.. సమాచారం ఇవ్వమన్న సీపీ సజ్జనార్

హైదరాబాద్:వేసవి కాలం వచ్చేసింది. మామిడిపండ్ల సీజన్ తెచ్చేసింది. దీంతో ఇప్పుడు వేసవికాలంలో రసాయనాలతో మామిడి పండ్లను పండించి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం మొదల వుతు ంది. ఈ క్రమంలో మామిడిపండ్ల విషయంలో తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు హైదరాబాద్ సజ్జనార్. సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక పోస్ట్ పెట్టి కల్తీ మామిడిపండ్ల విషయంలో ప్రజలను అలర్ట్ చేశారు. మామిడి పండ్ల మాటున ప్రాణాం తకమైన విషపు కోరలువేస వికాలం రాకతో పండ్లలో రారాజు మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని, అయితే, నోరూరించే ఈ ఫలాల



మాటున ప్రాణాంతకమైన విషపు కోరలు దాగి ఉన్నాయన్న నిజాన్ని ప్రజలు విస్మరించకూడదు అని పేర్కొన్నారు. కాసుల కక్కుర్తితో కొందరు స్వార్థపరులైన వ్యాపారులు ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారని మండిపడ్డారు సజ్జనార్.అనారోగ్యాన్ని స్వయంగా కొని తెచ్చుకోవద్దుసహజ సిద్ధంగా పక్వానికి రావాల్సిన మామిడిని కాల్షియం కార్బైడ్, ఇతర రసాయాలను ఉపయోగించి కృత్రిమంగా మగ్గించి విక్రయిస్తున్నారని వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన బండ్ల మీద నిగనిగలాడుతూ, పసిడి వర్ణంతో కంటికి అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తున్న ప్రతి పండునూ నాణ్యమైనదిగా భావించి కొను గోలు చేయడం అంటే.. అనారోగ్యాన్ని స్వయంగా కొని తెచ్చుకోవడమే అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.కల్తీ మామిడి పండ్లు తింటే అనారోగ్యాలుసాధారణంగా సహజంగా పండిన పండు అంతటా ఒకే రంగులో ఉండదన్నారు. కానీ రసాయనాలతో మగ్గించిన పండ్లపైన పసుపు పచ్చగా ఉండి, లోపల మాత్రం పచ్చిగా ఉండి విషతుల్యంగా మారుతాయని హైదరాబాద్ సిపి పేర్కొన్నారు. ఇలాంటి పండ్లను తినడం వల్ల గొంతు మంట, కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు వంటి తక్షణ సమస్యలతో పాటు, దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది అన్నారు. శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు.కల్తీ వ్యాపారులపై ఉక్కుపాదంప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇలాంటి కల్తీ వ్యాపారుల పట్ల హైదరాబాద్ పోలీస్ విభాగం ఇప్పటికే ఉక్కు పాదం మోపుతోందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# ముందుగానే వేసవి సెలవులు, తాజా మార్పులు..

హైదరాబాద్:వేసవి సెలవుల పై స్పష్టత వచ్చింది. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరకు చేరుకుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒంటిపూట బడులు నడుస్తున్నాయి. వార్షిక పరీక్షలు పూర్తి కాగానే సెలవులు ప్రకటిస్తారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త చెప్పింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ సంవత్సరం మార్చి నెల మొదటి వారం నుంచే ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ముందుగానే వేసవి సెలవులను ప్రకటించింది.

వేసవి తీవ్రత పెరుగుతోంది. పరీక్షలు చివరి దశకు చేరాయి. ఈ నెల నాలుగో వారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ లోగానే పదో తరగతి.. ఇంటర్ పరీక్షల ఫలితాల ప్రకటన దిశ గా కసరత్తు వేగవంగం చేసారు. ఇక.. వేసవి సెలవుల పైన తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దీంతో విద్యార్థులకు ఏకంగా 48 రోజుల పాటు సెలవులు లభించనున్నాయి. జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి ప్రారంభం అవుతాయి.



ఈ సారి పరీక్షా ఫలితాలు ముందుగానేఅయితే, అయిదు రోజులు ముందుగానే ఈ నెల 19వ తేదీ నుంచే వేసవి సెలవుల పైన తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. తాజాగా పరీక్షల తేదీల్లో చోటు చేసుకున్న మార్పులతో ఈ నెల 19వ తేదీ నుంచి సెలవులు ఇవ్వాలని ప్రతిపాదించారు. దీని పైన ప్రభుత్వం అధికారికంగా ఆమోదం ఇస్తే వేసవి సెలవులు అయిదు రోజులు ముందుగానే ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులు ప్రకటించడంతో పిల్లల చదువుల కోసం పట్టణాల్లో ఉంటున్న వారు.. సొంతూరి ప్రయాణానికి రెడీ అవుతున్నారు. అదే విధంగా 2026-27 విద్యా సంవత్సరం వార్షిక అకడమిక్ క్యాలెండర్ ను ఖరారు చేసారు. జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నుంచి ఈ సారి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మరింత విస్తరించాలని నిర్ణయించింది.

వేసవి సెలవుల తేదీలను ప్రకటించడంతో పేరెంట్స్ తమ విద్యార్థులకు చేస్తున్నారు.

# ఫ్రీ టిఫిన్.. గ్యాస్ కష్టాల్లో అదిరిపోయే ఐడియా




భద్రాద్రి :ప్రస్తుతం దేశవ్యాప్తంగా నెలకొన్న గ్యాస్ కొరత సామాన్యుడినే కాకుండా వ్యాపారులను కూడా ఓ ఆట ఆడుకుంటోంది. ముఖ్యంగా హోటల్ నిర్వహణ గగనంగా మారింది. సిలిండర్లు దొరక్క చాలా చోట్ల హోటళ్లు బోర్డులు తిప్పే స్తుంటే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వా రావుపేటలోని ఒక హోటల్ యజమాని మాత్రం అదిరిపోయే 'బంపర్ ఆఫర్' ప్రకటించారు.

గ్యాస్ దిగుమతులు పడిపోవడంతో ఏజెన్సీల చుట్టూ తిరిగినా సిలిండర్లు దొరకని పరిస్థితి నెలకొంది. బ్లాక్ మార్కెట్‌లో రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీంతో తన వ్యాపారాన్ని కాపాడుకోవడానికి సదరు హోటల్ యజమాని ఈ వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. ఎవరి దగ్గరైనా అదనంగా సిలిండర్ ఉంటే, దానిని హోటల్‌కు ఇస్తే.. దానికి బదులుగా వారికి ఒక నెల పాటు ఉదయం పూట ఉచితంగా టిఫిన్ అందిస్తానని ఆయన ఆఫర్ ఇచ్చారు.

ప్రజల స్పందనసాధారణంగా ఏదైనా కొంటే ఉచితంగా ఇచ్చే ఆఫర్లు చూస్తుంటాం, కానీ ఇలా గ్యాస్ సిలిం డర్ ఇస్తే నెలంతా తిండి పెడతామనడం ఇదే మొదటిసారి కావడంతో స్థానికులు ఆశ్చర్య పోతున్నారు. "గ్యాస్ లేక హోటల్ మూసేయడం కంటే, ఇలా ఎవరి దగ్గరైనా ఉన్న సిలిండర్లను సేకరించి వ్యాపారం కొనసాగించడం మెచ్చుకుంటున్నారు.

# బీఆర్ఎస్ ఖాళీ.. బీజేపీకి చోటు లేదు: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధ్వజం



హైదరాబాద్, ఏప్రిల్3: తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు.మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ' బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడింది. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు.

# పెట్రోల్ బంకులో ఫేక్ కరెన్సీ.. అడ్డంగా దొరికిపోయిన ముఠా..

మంచిర్యాల: ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

మంచిర్యాల జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ నోట్లు చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మట్టుత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి



కానుగంటి క్రాంతి సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

నిందితుల నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# శాంసన్‌కు పసుపు జెర్సీ పరీక్ష..

# ఈసారైనా ధోనీని తలపించేనా..




పొట్టి ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ అర్ధ శతకాలతో రెచ్చిపోయిన సంజూ శాంసన్ ఐపీఎల్‌లో తొలిసారి కఠిన పరీక్ష ఎదుర్కొంటున్నాడు. భారీ అంచనాల నడుమ చెన్నై సూపర్ కింగ్స్‌జెర్సీతో ఆడుతున్న సంజూ తొలి మ్యాచ్‌లో తేలిపోయాడు. ఎంఎస్ ధోనీవారసత్వాన్ని కొనసాగిస్తాడని ఫ్రాంచైజీ, అభిమానులు అతడిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేశాడీ హిట్టర్. ఈ నేపథ్యంలో రెండో మ్యాచ్‌లో తన మార్క్ విధ్వంసంతో రెచ్చిపోవాలని భావిస్తున్నాడు.

ఐపీఎల్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ ఆడుతున్న సంజూ శాంసన్ మొదటి మ్యాచ్‌లో తేలిపోయాడు. ఎన్నో అంచనాల మధ్య పసుపు జెర్సీతో క్రీజులోకి వచ్చిన సంజూ.. రెండో ఓవర్లోన క్లీన్‌బౌల్డయ్యాడు. నంద్రె బర్గర్ వేసిన ఆ ఓవర్లో చివరి బంతికి డిఫెన్స్ ఆడాలనుకున్న శాంసన్ అంచనా తప్పుగా.. బంతి మెరుపు వేగంతో ఆఫ్ స్టంప్‌ను ఎగరగొట్టింది. అంతే.. స్టాండ్స్‌లోని వందలాది మందిని నిరాశకు గురి చేసిన సంజూ భారంగా పెవిలియన్ బాట పట్టాడు.తొలి మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైన శాంసన్ పంజాబ్ కింగ్స్‌పై దంచేయాలనే కసితో ఉన్నుడు. పంజాబ్ కింగ్స్‌పై పిడుగల్లే విరుచుకుపడి సీఎస్కే ట్రంప్‌కార్డ్ అవ్వాలనుకుంటున్న శాంసన్ నెట్స్‌లో చెమటోడ్చాడు. మరి.. మైదానంలో అదరగొడతాడా? లేదా? లేదా అని కోట్లాది మంది ఆసక్తి కనబరుస్తున్నారు. ఫామ్ పరంగా ఏమాత్రం ధోకా లేని అతడికి లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ నుంచి ముప్పు పొంచి ఉంది.ఇప్పటివరకూ12 ఇన్నింగ్స్‌ల్లో 5 సార్లు అతడు చాహల్ ఓవర్లో ఔటయ్యాడు. ఈ లెక్కన చూస్తే.. శాంసన్‌ను ఔట్ చేసేందుకు పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ స్పిన్ మాంత్రికుడిని ఆయుధంగా ఉపయోగించే అవకాశముంది. మరోవైపు.. ఈ మ్యాచ్‌లో అర్ధ శతకంతో చెలరేగి ధోనీ వారసుడిగా ప్రశంసలు అందుకోవాలని శాంసన్ అనుకుంటున్నాడు. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ రెండు వారాలు అందుబాటులో ఉండడు. సో.. అటు వికెట్‌కీపర్, ఇటు ఓపెనర్‌గా రాణించి అతడు తాలాను తలపించాలని అభిమానులు ఆశిస్తున్నారు.అర్ధ శతకాల హోరుసొంతగడ్డపై జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ విఫలమైనా సంజూ శాంసన్ మెరిశాడు. క్వార్టర్ ఫైనల్ లాంటి సూపర్ 8 చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 97 నాటౌట్‌లో జట్టును గెలిపించాడు. ఆపై సెమీఫైనల్లోనూ అభి .షేక్ త్వరగా ఔటైనా.. ఇంగ్లండ్ బౌలర్లను కాచుకున్న సంజూ 89 పరుగులతో రెచ్చిపోయాడు. ఫైనల్లోనూ ఈ కేరళ స్టార్ దంచ ^శాడు.న్యూజిలాండ్ బౌలర్లను బాదేస్తూ అభిషేక్(52)తో కలిసి తొలి వికెట్‌కు 98 రన్స్ స్కోరందించాడు.

## ముంచుకొస్తున్న గ్యాస్ సంక్షోభం..

## పాత బుకింగ్‌లకే దిక్కులేని పరిస్థితి



వంటగదిలో గ్యాస్ వెలగడం లేదు.. సిలిండర్ కోసం సామాన్యుడి నిరీక్షణ తీరడం లేదు. దేశీయంగా ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. గత రెండు నెలలతో పోలిస్తే మార్చి నెలలో గ్యాస్ దిగుమతులు ఏకంగా 40 శాతానికి పైగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం. యుద్ధ మేఘాలు, అంతర్జాతీయ సరఫరా గొలుసు తెగిపోవడం వెరసి.. గృహ వినియోగదారుల నుంచి పారిశ్రామిక వర్గాల వరకు అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

షిప్-ట్రాకింగ్ డేటా సంస్థ 'క్ప్లర్' నివేదిక ప్రకారం.. మార్చిలో భారత్ కేవలం 1.22 మిలియన్ టన్నుల ఎల్‌పీజీని మాత్రమే దిగుమతి చేసుకోగలిగింది. జనవరితో పోలిస్తే ఇది 46 శాతం తక్కువ. ఫిబ్రవరి చివరలో ప్రారంభమైన ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి గుండా సముద్ర రవాణా స్తంభించిపోయింది. ఫలితంగా మనకు ప్రధాన సరఫరాదారులుగా ఉన్న యూఏఈ, ఖతార్, సౌదీ అరేబియా వంటి దేశాల నుండి రావాల్సిన షిప్‌మెంట్లు 40 శాతం మేర నిలిచిపోయాయి. ఆదుకున్న అమెరికా.. మళ్ళీ మొదలైన ఇరాన్ సరఫరా..ఈ క్లిష్ట సమయంలో అమెరికా భారత్‌కు పెద్ద దిక్కుగా నిలిచింది. మార్చిలో అమెరికా నుండి దిగుమతులు 56 శాతం పెరిగి, దాదాపు 420,000 టన్నుల గ్యాస్ దేశానికి చేరింది. అటు ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఇరాన్ నుండి కూడా 43,000 టన్నుల ఎల్‌పీజీ దిగుమతులు పునరుద్ధరించబడ్డాయి. అయినప్పటికీ, దేశ అవసరాల్లో 60 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉండటంతో ఈ స్వల్ప ఉపశమనం సరిపోవడం లేదు.పరిశ్రమలకూ పాకిన కొరత..

దేశీయంగా ఉత్పత్తిని పెంచేందుకు చమురు మంత్రిత్వ శాఖ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంది. పెట్రోకెమికల్స్ తయారీకి వాడే హైడ్రోకార్బన్ స్ట్రీమ్‌లను ఎల్‌పీజీ ఉత్పత్తి వైపు మళ్లించాలని రిఫైనరీలను ఆదేశించింది. అయితే, దీనివల్ల ఫార్మా, రసాయన, ఆహార రంగాల్లో ముడిసరుకు కొరత ఏర్పడటంతో ప్రభుత్వం ఇప్పుడు ఆ నిర్ణయాన్ని పాక్షికంగా వెనక్కి తీసుకుంటోంది. ఫలితంగా ఇటు గృహ అవసరాలకు, అటు పరిశ్రమలకు మధ్య సమతుల్యత దెబ్బతిని గందరగోళం నెలకొంది.

## బంగారం ధరలకు గత వైభవం



పసిడి ధరలు నేడు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 2.80 శాతం పెరిగి 4,650.20 డాలర్ల వద్ద ట్రేడ్ అవు తోంది. భారత్ లో 10 గ్రాముల బంగారం ధర సుమారు 1,980 రూపాయల వరకు ఎగ బాకింది ప్రస్తుతం 24 క్యారెట్ల పసిడి సగటున 1,50,628 లక్షల రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయంగా చోటు చేసుక ుంటోన్న పరిణామాలు బంగారం, వెండి ధర లను తీవ్రంగా ప్రభావితం చేస్తోన్నాయి.

అలాగే యూఎస్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలలో మార్పులు లాభాల స్వీకరణకు దారితీశాయి. అంతకుముందు వారంలో బంగారం 4,800 డాలర్లకు పైగా రికార్డు స్థాయిలను తాకిన విషయం తెలిసిందే. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ల 99.9 శాతం స్వచ్ఛ మైన బంగారం 10 గ్రాములకు 1,50,470, 22 క్యారెట్లు 91.6 శాతం స్వచ్ఛమైనది 10 గ్రాములకు 1,38,550, 18 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు 1,12,130 రూపాయల వద్ద అమ్మకాలు జరుగుతు న్నాయి.ప్రధాన నగరాలలో (గ్రాములకు) ఇలా ఉన్నాయి:

# అభిషేక్ శర్మకు యాజమాన్యం భారీ షాక్- అదే వద్దు, తగ్గించుకోకుంటే..ఇక




స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మకు ఐపీఎల్ యాజమాన్యం బిగ్ షాక్ ఇచ్చింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని నిబంధనలను అతిక్రమించినందుకు ఈ కఠిన నిర్ణయం ప్రకటించింది. అభిషేక్ తన తీరు మార్చు కోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరి ంచింది. ఇదే క్రమంలో మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. కేవలం జరిమా నాతోనే కాకుండా, అతని క్రమశిక్షణ రికార్డులో ఒక నెగటివ్ పాయింట్‌ను కూడా చేర్చారు. దీంతో, అభిషేక్ దిగిరాక తప్పలేదు.

సర్ రైజర్స్ కీలక ఆటగాడు అభిషేక్ కు ఊహి ంచని షాక్ తగిలింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా మైదానంలో నిబం ధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. కేవలం జరిమానాతోనే కాకుండా, అతని క్రమ శిక్షణ రికార్డులో ఒక నెగటివ్ పాయింట్‌ను కూడా చేర్చారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని నిబంధనలను అతిక్రమించినందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కేకేఆర్ తో జరిగిన మ్యాచ్ లో అభిషేక్ శర్మ అవుట్ అయిన తీరుపై వివాదం నెలకొంది. తను ఇచ్చిన క్యాచ్ విషయంలో అంపైర్ నిర్ణ యం పట్ల అభిషేక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. మైదానం వీడుతున్న సమయంలో అస హనంతో అభ్యంతరకరమైన భాషను ఉప యోగించినట్లు తేలింది. టీవీ రీప్లేలు, క్షేత్ర స్థాయి అంపైర్ల నివేదిక ఆధారంగా, అతను ఆర్టికల్ 2.3ని ఉల్లంఘించినట్లు నిర్ధారించారు.

అభిషేక్ శర్మ తన తప్పును అంగీకరించడంతో విచారణ లేకుండానే జరిమానాను ఖరారు చేశారు. 25 శాతం మ్యాచ్ ఫీజు కోత అనేది ఆర్థికంగా పెద్ద దెబ్బే అయినప్పటికీ, డీమెరిట్ పాయి ంట్ రావడం అనేది భవిష్యత్తులో సమస్యగా మారనుంది. ఒకవేళ నిర్ణీత కాల వ్యవధిలో మరిన్ని ఇలాంటి పాయింట్లు అతని ఖాతాలో చేరితే, ఒకటి లేదా రెండు మ్యాచ్‌ల పాటు నిషేధం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఒకవైపు జట్టు భారీ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో, కీలక ఆటగాడు ఇలా వివాదంలో చిక్కుకోవడం అభిమానులను నిరాశకు గురిచేసింది. హైదరాబాద్ జట్టు తదుపరి మ్యాచ్‌లలో ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతానికి అభిషేక్ శర్మ ఈ శిక్షను ఎదుర్కోక తప్పదు. అంపైర్ నిర్ణయంపై అసభ్య పదజాలంతో దూషించాడనే కారణంతో లెవల్ వన్ నేరం కింద డాషింగ్ ఓపెనర్‌పై మ్యాచ్ రిఫరీ ఈ పనిష్మెంట్ విధించారు.

# ఆ ఒక్క కారణంతోనే ముంబైని వదిలేశా..

# ఇంటర్వ్యూలో టెండూల్కర్ షాకింగ్ కామెంట్..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జట్టుకు ఆడుతున్న ఆటగాళ్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడిగా మనందరికీ సుపరిచితుడైన అర్జున్ ఈసారి తనకు మరిన్ని అవకాశాలు వస్తాయనే ఆశాభావంతో ఉన్నాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడుతున్న ఈ పొడగరి ఆల్‌రౌండర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని ఎందుకు వీడాల్సి వచ్చిందో చెప్పేశాడు. తాజాగా ఒక పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడిన అర్జున్ బెంచ్ మీద ఉండడం ఇష్టం లేకనే ముంబైని వదిలేశానని చెప్పాడు.

పంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ ఈసారి తన ముద్ర వేయాలనుకుంటున్నాడు. తాజాగా ఒక



ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈ పొడగరి ఆల్‌రౌండర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని వీడడానికి దారి తీసిన కారణాలను వెల్లడించాడు. శుభంకర్ మిశ్రా పాడ్‌కాస్ట్‌లో తన మనసులోని మాటల్ని, బాధను వెళ్లగక్కాడీ యంగ్‌స్టర్.'ముంబై ఇండియన్స్ తరఫున మీరు కొన్ని మ్యాచ్‌లు ఆడారు. మీ స్వింగ్ కూడా బాగుంది. మీకు మరిన్ని అవకాశాలు వస్తాయని ఊహించి ఉంటారు కదా? అని అడిగిన ప్రశ్నకు అర్జ్న్?న్ ఏ ఆటగాడైనా సరే అలాగే అనుకుంటారు. ఎవరూ కూడా బెంచ్ మీద కూర్చోవాలని కోరుకోరు. అయితే.. అవకాశం వచ్చినప్పుడు బాగా కష్టపడి అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది' అని అర్జున్ తెలిపాడు.ఆది నుంచి వివాదాస్పదమవుతున్న ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధనపై కూడా అర్జున్ తన అభిప్రాయం పంచుకున్నాడు. ఆల్‌రౌండర్ అయినందున ఈ నియమాన్ని వ్యక్తిగతంగా తాను వ్యతిరేకిస్తానని అతడు అన్నాడు. 'ఏ ఫార్మాట్‌లోనైనా పదకొండు మందిని ఎంచుకొని ఆడాల్సి ఉంటుంది. కానీ, ఐపీఎల్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నియమం ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో, ఇతర దేశాల లీగ్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధన లేదు. ఈ నియమంతో ఆల్‌రౌండర్లకు అవకాశాలు రావడం లేదు. కాబట్టి.. వ్యక్తిగతంగా నేను ఈ నియమాన్ని వ్యతిరేకిస్తాను' అని అర్జున్ వెల్లడించాడు. 5 మ్యాచుల్లో 3 వికెట్లుతొలి మ్యాచ్‌లో తమ జట్టు ఓటమిపై స్పందించిన అతడు .. లక్నో?న్ మిడిలార్డర్ పటిష్టంగా ఉందని, టీర్నీలో తాము పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇప్పటివరకూ 5 ఐపీఎల్ మ్యాచుల్లో అర్జున్ 3 వికెట్లు తీశాడంతే. అతడి అత్యుత్తమ ప్రదర్శన.. 1/9.

## శాంసన్ రెండో సారీ..

## బౌండరీలతో చెలరేగుతున్న మాత్రే



ఇటీవల పొట్టి ప్రపంచకప్‌లో వరసగా అర్ధ శతకాలతో అలరించిన సంజూ శాంసన్(7) ఐపీఎల్‌లో మాత్రం తడబడుతున్నాడు. తన కలల జట్టైన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున దంచేయాలనుకున్న సంజూ అనూహ్యంగా చతికిలపడుతున్నాడు. వరల్డ్‌కప్‌లో పవర్ ప్లేలో ఉతికారేసిన ఈ పవర్ హిట్టర్.. కనీసం పది బతుల్ని తొలి మ్యాచ్‌లో ఆరు పరుగులకే క్లీన్ బౌల్డైన ఈ చిచ్చరపిడుగు.. రెండో మ్యాచ్‌లో 7 పరుగులకే వికెట్ ఇచ్చేశాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన ఆయుష్ మాత్రే(29 నాటౌట్) బౌండరీలతో చెలరేగుతున్నాడు.

వరసగా రెండో మ్యాచ్‌లోనూ సంజూ శాంసన్ విఫలమయ్యాడు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లో బార్ట్‌లెట్ సంధించిన బంతి ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ ప్రభ్‌సిమ్రన్ చేతుల్లో పడింది. అంతే.. మంచి ఇన్నింగ్స్‌తో అభిమానులకు పూనకాలు తెప్పించాలనుకున్న శాంసన్ కల చెదిరింది. వికెట్ పడినా ఆయుష్ మాత్రే(29 నాటౌట్) బౌండరీలతో అలరిస్తున్నాడు.

బార్ట్‌లెట్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదిన మాత్రే.. అనంతరం విజయ్‌కుమార్ బౌలింగ్‌లో సూపర్ సిక్సర్ బాదాడు. పవర్ ప్లే చివరి ఓవర్లో మాత్రే ఫోర్ రాబట్టగా సీఎస్కే.. 6 ఓవర్లలో వికెట్ నష్టానికి 57

పరుగుల చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 14 రన్స్‌తో క్రీజులో

ఉన్నాడు.

## టాస్ గెలిచిన పంజాబ్.. చెన్నై తుది జట్టులో అన్‌క్యాప్డ్ ప్లేయర్



పంతొమ్మిదో సీజన్‌ను ఓటమితో ఆరంభించిన చెన్నై సూపర్ కింగ్స్(జూఖ) ధోనీ లేకుండానే రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ సొంత మైదానమైన చెపాక్‌లో పంజాబ్ కింగ్స్ సీఎస్కే ఢీ కొడుతోంది. స్పిన్‌కు అనుకూలించే పిచ్ మీద పంజాబ్ ఆటగాళ్లకు చుక్కలు చూపిం చాలని రుతురాజ్ గైక్వాడ్ సేన భావిస్తోంది. టాస్ గెలిచిన పంజాబ్ సారథి శ్రేయాస్ అయ్యర్ బౌలింగ్ తీసుకున్నాడు.తొలి పోరులో అదిరే విజయంతో జోరు మీదున్న పంజాబ్ చెపాక్‌లోనూ చెలరేగాలని అనుకుంటోంది. కుర్రాళ్లతో అద్భుతం చేయాలని భంగపడిన చెన్నై సొంత గడ్డపై పంజ విసరాలనే కసితో ఉంది. మొత్తంగా.. రికార్డులు చూస్తే రెండు జట్లు టోర్నీలో సమాన (16-16) విజయాలు సాధించాయి.కానీ, కొన్ని సీజన్లుగా సీఎస్కేపై పంజాబ్ 6-1తో ఆధిపత్యం చెలాయించింది. పంజాబ్ ఏ మార్పులు ఏకుండా ఆడుతుం డగా.. మ్యాట్ షార్ట్ స్థానంలో చెన్నై జట్టులోకి ప్రశాంత్ వీర్ వచ్చాడు. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌ ండర్‌ను చెన్నై రూ.14.20 కోట్లకు కొన్నది.చెన్నై సూపర్ కింగ్స్ తుది జట్టు : సంజూ శాంస న్(వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే,

# నేను ఐపీఎల్ ఆడడం వాళ్లకు నచ్చట్లేదు..

# అసూయతోనే 'స్ట్రయిక్ రేటు'పై విమర్శలు

పంతొమ్మిదో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ వరుసగా రెండు మ్యాచుల్లో ఓడడంతో కెప్టెన్ అంజిక్యా రహానే (ూుఅఒఅఎఖు ఝఫఝఅవ)పై విమర్శలు వెల్లువెత్తున్నాయి. రహానే దూకుడుగా ఆడలేకపోవడం కోల్‌కతా విజయావకాశాల్ని దెబ్బతీస్తుందని కామెంటేటర్లు, మాజీ ఆటగాళ్లు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో తన స్ట్రయిక్ రేటుపై వస్తున్న కామెంట్లపై రహానే కరుకుగా స్పందించాడు. కొందరికి తనంటే అసూయ అని, ఉద్దేశపూర్వకంగానే తనపై విమర్శలు చేస్తున్నారని కౌంటర్ ఇచ్చాడు కేకేఆర్ సారథి.

ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఇంకా బోణీ కొట్టలేదు. తొలి మ్యాచ్‌లో పంజాగ్ కింగ్స్ చేతిలో.. రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ పంజాకు కోల్‌కతా కుదేలైంది. మూడుసార్లు ఛాంపియన్ అయిన



కేకేఆర్ వరుస ఓటములకు కెప్టెన్ అజింక్యా రహానే స్ట్రయిక్ రేటు ఓ కారణమని విమర్శలు వస్తున్నాయి. దాంతో.. తనపై అనవసరంగా కొందరు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని వాపోతున్నాడు రహానే.'నా స్ట్రయిక్‌రేటుపై కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ, ఇప్పటివరకూ నేను గొప్పగా ఆడుతున్నా. 2023 సీజన్ నుంచి స్ట్రయిక్ రేటు ఎంతో మెరుగైంది. నా గురించి చెత్త మాట్లాడేవాళ్లు నా ఆట చూడడం లేదు కావచ్చు లేదా ఉద్దేశపూర్వకంగా నన్ను లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చు. అలాంటి వాళ్లకు నేను ఆడడం నచ్చదు. నా ఆట చూడడం వాళ్లకు ఇష్టముండదు. నేను సాధించిన విజయాలు చూసి వాళు అసూయ పడుతున్నారు. వాళ్ల మాటలకు నేను ఆందోళన చెందడం లేదు.

# ప్రభాస్ 'బిల్లా' కు 17 ఏండ్లు.. మెహర్ రమేష్ ఎమోషనల్ పోస్ట్

రెబల్ స్టార్ ప్రభాస్ కెరీర్‌లో అత్యంత స్టైలిష్ మూవీగా నిలిచిన 'బిల్లా' విడుదలై నేటికి సరిగ్గా 17 ఏళ్లు పూర్తయింది. 2009 ఏప్రిల్ 3న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, టాలీవుడ్‌లో స్టైలిష్ యాక్షన్ చిత్రాలకు సరికొత్త బెంచ్ మార్క్‌గా నిలిచింది. ఈ సందర్భంగా దర్శకుడు మెహర్ రమేష్ సోషల్ మీడియా వేదికగా సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటూ చిత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ ప్రత్యేకమైన రోజున దర్శకుడు మెహర్ రమేష్ ఆ వేదికగా స్పందిస్తూ సినిమా షూటింగ్ విశేషాలను నెమరువేసుకున్నాడు. బిల్లా సినిమా స్టైల్ అండ్ స్వాగ్‌కు సరికొత్త నిర్వచనమని, మణిశర్మ అందించిన సంగీతం ఒక మ్యాజిక్ అని ఆయన పేర్కొన్నారు. తన విజన్‌కు తగ్గట్టుగా మేకింగ్ ఉందని, తమ చిత్ర బృందం అత్యంత వేగంగా కేవలం 4 నెలల్లోనే ఈ భారీ చిత్రాన్ని రూపొందించిందని వెల్లడించారు. ఈ సినిమా షూటింగ్ నవంబర్ 12, 2008న ప్రారంభం కాగా, ఏప్రిల్ 3, 2009న



విడుదలైంది. ఆయన తన పోస్ట్‌లో ప్రభాస్‌ను "మన హృదయాల డాన్" అని అభివర్ణిం చాడు. మెహర్ రమేష్ తన పోస్ట్‌లో ఈ చిత్రంలో భాగమైన నటీనటులైన రెబల్ స్టార్ కృష్ణంరాజు, అనుష్క శెట్టి, నమిత, హన్సిక, సుబ్బరాజులతో పాటు నిర్మాతలు నరేంద్ర, ప్రభోద్‌లను కూడా ట్యాగ్ చేస్తూ గుర్తుచేసుకున్నాడు. అలాగే సాంకేతిక నిపుణులైన మణిశర్మ, సినిమా టోగ్రాఫర్ సౌందర్ రాజన్, ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేష్, ఫైట్ మాస్టర్ స్టన్ శివ, ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రం విడుదలై 17 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు.

# ఎట్టకేలకి తన భర్తని పరిచయం చేసిన ట్రాన్స్‌జెండర్ తమన్నా సింహాద్రి..

తెలుగు బిగ్‌బాస్ సీజన్-3 కంటెస్టెంట్‌గా గుర్తింపు తెచ్చుకున్న తమన్నా సింహాద్రి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ముఖ్యమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఏడాది క్రితమే తనకు వివాహం జరిగిందని వెల్లడిస్తూ, మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భర్తతో కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పోస్టులు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. విజయవాడకు చెందిన తమన్నా అసలు పేరు మస్తాన్. చిన్ననాటి నుంచి ఎదుర్కొన్న సవాళ్లను అధిగమిస్తూ, తన అసలైన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించుకునే ప్రయాణంలో భాగంగా ముంబైలో లింగ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత తమన్నా సింహాద్రిగా కొత్త జీవితం ప్రారంభించారు. ఆమె జీవన ప్రయాణం ఎంతో మందికి ప్రేరణగా నిలిచింది.బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న సమయంలో శ్రీముఖితో ఏర్పడిన స్నేహం ఇప్పటికీ కొనసాగుతోందని తమన్నా వెల్లడించారు. కుటుంబ సభ్యులు దూరంగా ఉన్న సమయంలో శ్రీముఖి తనకు అండగా నిలిచిందని, కుటుంబ సభ్యురాలిలా ఆదరించిందని ఆమె



భావోద్వేగంగా పేర్కొన్నారు. ఇక రాజకీయాలపైనా తమన్నాకు ఆసక్తి ఉంది. గతంలో మంగళగిరిలో నారా లోకేష్‌పై, పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌పై పోటీ చేసి వార్తల్లో నిలిచారు. తనదైన స్టైల్లో ఎప్పుడూ సంచలనంగా నిలిచే తమన్నా, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. అయితే తన భర్త పేరు, ఇతర వ్యక్తిగత వివరాలను మాత్రం ఆమె గోప్యంగా ఉంచారు. సొంత ఊరిలో కుటుంబ సభ్యులతో కలిసి ఈ ప్రత్యేక రోజును జరుపుకున్న ఫోటోలు అభి మానులను ఆకట్టుకుంటున్నాయి. తల్లి కోరిక మేరకు అమ్మాయిగా మారి, జీవితాన్ని కొత్తగా ప్రారంభించిన తమన్నా తెలుపుతున్నారు.


# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ సినిమాలో 'ధురంధర్' నటుడు

బాలీవుడ్ సెన్సేషనల్ మూవీ 'ధురంధర్' చిత్రంలో బలోచ్ యునైటెడ్ ఫోర్స్ లీడర్ శ్రీరాని బలోచ్ పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు బిమల్ ఒబెరాయ్‌కు టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ లభించింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరియు స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ (వర్కింగ్ టైటిల్: డ్రాగన్) లో ఆయన ఓ కీలక పాత్ర పోషించబోతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంత్ నీల్ మార్క్ పవర్‌ఫుల్ యాక్షన్ చిత్రంలో తనకు ప్రాముఖ్యత ఉన్న రోల్ దక్కినట్లు నటుడు బిమల్ ఒబెరాయ్ స్వయంగా వెల్లడించారు. తాను ఎన్టీఆర్ సినిమాలో నటిస్తున్నట్లు ఆయన ధృవీకరించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ మరియు



ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్‌లో 'ధురంధర్' లాంటి భారీ బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత ఈ నటుడు తెలుగులో ఎంట్రీ ఇస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకులలో అంచనాలు మరింత పెరిగాయి.

# 'క' చిత్ర దర్శకులతో సాయి దుర్గ తేజ్ పాన్-ఇండియా అడ్వెంచర్




టాలీవుడ్ సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లో 19వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించాడు. చూణు19 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ పోస్టర్ చూస్తుంటే సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. యుగాల నాటి రహస్యాలు, ఊహకు అందని అద్భుత శక్తుల చుట్టూ తిరిగే కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. ఇటీవల కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన 'క' చిత్రంతో టాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకొని అందరి దృష్టిని ఆకర్షించిన యువ దర్శకులు సుజిత్ మరియు సందీప్ ఈ భారీ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా దర్శకత్వం వహించబోతున్నారు. వారి గత చిత్రంలాగే ఈ సినిమా కూడా సరికొత్త స్క్రీన్‌ప్లే, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ పతాకంపై నిర్మాత సాహు గారపాటి అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ సినిమాతో సాయి దుర్గ తేజ్ తన తల్లి పేరిట 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే సొంత బ్యానర్‌ను స్థాపించి తొలిసారిగా నిర్మాణ భాగస్వామిగా మారుతుండటం విశేషం. ఇక విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చూస్తుంటే.. ఒక దట్టమైన అడవి ప్రాంతంలో సాయి దుర్గ తేజ్ ఒక శక్తివంతమైన యోధుడిలా నిలబడి ఆకాశం వైపు తీక్షణంగా చూస్తున్నట్లు ఇందులో చూపించారు. ఆకాశంలో వింతైన మేఘాలు, ఒక రహస్యమైన పర్వతం, దాని చుట్టూ అంతుచిక్కని అద్భుత కాంతి పుంజాలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు 'యుగాల నాటి రహస్యాలు..స్పష్టమవుతోంది.

# బండ్ల గణేష్ ఇంట పెళ్లి వేడుకలు ప్రారంభం.. ఘనంగా పసుపు కుంకుమ వేడుక

తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందిన బండ్ల గణేష్ ఇంట ప్రస్తుతం పెళ్లి సందడి నెలకొంది. తనదైన వాక్చాతుర్యంతో, అలాగే పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానంతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఆయన, ఇప్పుడు తన కుమార్తె వివాహ వేడుకలతో హాట్ టాపిక్‌గా మారారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బండ్ల గణేష్ కుమార్తె జనని బండ్ల వివాహ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తొలి కార్యక్రమంగా ఇంట్లో 'పసుపు కుంకుమ' వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు.. దేవుడి ఆశీస్సులు, పెద్దల దీవెనలతో త్వరలో మా ఇంట్లో జరగబోయే శుభకార్యం. చిరంజీవి



సూర్యతేజ చిలుకూరి, లక్ష్మీ సౌభాగ్యవతి జనని బండ్లల వివాహ సందర్భంగా పసుపు కుంకుమ కార్యక్రమం నిర్వహించాం అని బండ్ల గణేష్ తన పోస్టులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి దిగిన ఫోటోల్లో ఆయన ఆనందం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ విషయం తెలిసిన సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియాలో జనని వివాహంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# ఇదెక్కడి స్పీడయ్యా.. బాలయ్యా.. కొంచెం గ్యాప్ ఇవ్వయ్యా..

నటసింహం నందమూరి బాలకృష్ణ తన కెరీర్‌లో అఖండమైన వేగంతో దూసుకు పోతున్నారు. 60 ఏళ్ల వయసులో కూడా కుర్ర హీరోలకు పోటీనిస్తూ బ్యాక్ టు బ్యాక్ క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెడుతున్నారు. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, ఢాకూ మహారాజ్, అఖండ2 వంటి విజయాల తర్వాత ఆయన ఎనర్జీ లెవెల్స్ అమాంతం పెరిగాయి. కేవలం ఒక సినిమా సెట్స్ మీద ఉండగానే, మరో మూడు చిత్రాల కథలను వింటూ ఖరారు చేసేశారు. ఒకరకంగా బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా దూసుకుపోతూ కుర్ర హీరోలకు సవాల్ విసురుతున్నారు.విజయదశమి లేదా సంక్రాంతిదర్శకుడు గోపీచంద్ మలినేనితో మాఫియా బ్యాక్ డ్రాప్ లో తన 111వ చిత్రం చేస్తున్నారు. ముంబై అండర్ వరల్డ్ నేపథ్యంలో సాగే ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాలో బాలయ్య గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి 2026 దసరా లేదా దీపావళి కానుకగా విడుదల చేయాలని బాలయ్య లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల ఆలస్యమైతే, 2027 సంక్రాంతికి



విడుదల చేస్తారు.కథ పెద్ది కావడంతో రెండు భాగాలు

బాలయ్య తన సాధారణ శైలికి భిన్నంగా వివేక్ ఆత్రేయ వంటి యంగ్ అండ్ ఇంటెలిజెంట్ డైరెక్టర్‌కు అవకాశం ఇవ్వడం తెలుగు ఫిలింనగర్ లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ చిత్రానికి 'కురుక్షేత్రం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. దాదాపుగా ఇదే ఖాయమయ్యే అవకాశం ఉంది. కథ చాలా పెద్దదిగా ఉండటంతో రెండు భాగాలుగా తెరకెక్కించబోతున్నారు. ఈ రెండు భాగాల షూటింగ్‌ను కూడా దాదాపు ఏకకాలంలో పూర్తి చేయాలని దర్శకుడికి బాలకృష్ణ సూచించారు.

కెరీర్ లోనే అత్యంత వేగంగా ఉన్నారు' నాంది', 'ఉగ్రం' చిత్రాల దర్శకుడు విజయ్ కనకమేడల కూడా బాలయ్య రేసులోకి వచ్చారు. విజయ్ చెప్పిన ఒక శక్తిమ ంతమైన పోలీస్ బ్యాక్‌డ్రాప్ కథకు బాలయ్యకు బాగా నచ్చి వెంటనే ఓకే చెప్పేశారు. దీన్ని ఛ్ష తక్కువ బడ్జెట్, తక్కువ సమయంలో పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారు. గోపీచంద్ సినిమా తర్వాత వివేక్ ఆత్రేయ లేదా విజయ్ కనకమేడల సినిమాల్లో ఏది ముందు పట్టాలెక్కుతుందనేది తెలియాలంటే కొద్దిరోజులు వేచిచూడాల్సిందే. కొత్త దర్శక ులతో ప్రయోగాలు చేయడం, భారీ బడ్జెట్ సినిమాలతో పాటు వేగంగా పూర్తయ్యే సిని మాలను బ్యాలెన్స్ చేయడం చూస్తుంటే.. బాలయ్య తన కెరీర్‌లో అత్యంత సూపర్ ఫాస్ట్ దశలో ఉన్నారని,
బుల్లెట్ ట్రైన్ లా
దూసుకుపోతున్నారని చెప్పొచ్చు.

# ఆది సాయికుమార్ 'సైరాబాను' గ్రాండ్ లాంచ్.. క్లాప్ కొట్టిన కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయికుమార్ సరికొత్త లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. అన్ని హద్దులను చెరిపేసే ఒక అందమైన ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'సైరాబ ాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్ నేడు అత్యంత వైభవంగా పూజా కార్యక్రవ ాలతో ప్రారంభమైంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముహూర్తపు సన్నివేశానికి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు రామ్ అబ్బరాజు మరియు సీనియర్ నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

ప్రముఖ రచయిత కోన వెంకట్ మరియు జైన్స్ నాని చిత్ర



స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఇక ఈ మొదటి షాట్‌కు దర్శకుడు యోగి దర్శకత్వం వహించారు.
హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కృష్ణకాంత్ పరుచూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫణి క్రిష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తోంది. శేఖర్ చంద్ర సంగీతాన్ని అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమా టోగ్రాఫర్‌గా మరియు ఛోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# రాజమౌళి దర్శకత్వంలో మిస్ అయిన చిరంజీవి-నాగార్జున మల్టీస్టారర్



వరుసగా 12 బ్లాక్ బస్టర్లతో అపజయమే ఎరుగని దర్శక ధీరుడిగా, భారతదేశంలో నెం.1 దర్శకుడిగా రాణిస్తున్న ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా వారణాసి చిత్రం చేస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ ఏడోతేదీన ఈ సినిమా విడుదల కాబోతోంది. మొత్తం 120 దేశాల్లో విడుదల చేస్తున్నారు. ఈ సినిమాతో మహేష బాబు పాన్ వరల్డ్ హీరో అయిపోయినట్లేనని ప్రిన్స్ అభిమానులు సంబరంగా ఉన్నారు. రాజమౌళి వేసే ప్రతి అడుగు అత్యంత జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా ఉంటుంది. మహేష్ బాబుతో తీస్తున్న సినిమా కేవలం ఒక యాక్షన్ అడ్వెంచర్ మాత్రమే కాదు, అది అంతర్జాతీయస్థాయిలో ఉన్న సినీ ప్రియులందరినీ అరించేలా రూపుది ద్దకుంటోంది.

సింహాద్రి తీసిన తర్వాత అడిగాడురాజమౌళి కెరీర్ తొలిరోజుల్లో అంటే సింహాద్రి సినిమా తీసిన తర్వాత ఒక భారీ మల్టీస్టారర్‌కు ప్లాన్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జునలను ఒకే స్క్రీన్‌పై చూపించేలా రచయిత విజయేంద్రప్రసాద్ ఒక అద్భుతమైన కథను సిద్ధం చేశారు. ఆ సమయంలోనే ఈ కాంబినేషన్ సెట్స్ మీదకు వెళ్లాల్సి ఉంది. అయితే అదే సమయానికి బిజీగా ఉన్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567